జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



రంగారెడ్డి | సోమవారం 1 డిసెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



# నిరంతరం ప్రజల్లో ఉండాలి



- 'పేదల సేవలో' కార్యక్రమంలో అందరూ పాల్గొనాలి..
- టీడీపీ నేతలకు సీఎం చంద్రబాబు సూచన
- ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్న టీడీపీ అధినేత
- పింఛన్ల పంపిణీని పేదల సేవగా భావించాలన్న చంద్రబాబు

**అమరావతి**

రాజకీయ నాయకులు నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పేర్కొన్నారు. నిరంతరం ప్రజల్లో ఉండే వారే నాయకులుగా రాణిస్తారని ఆయన చెప్పారు. ఈమేరకు పార్టీ నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో పార్టీ నాయకులందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల్లోనే ఉంటూ, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పింఛన్ల పంపిణీని పేదల సేవగా భావించాలని నేతలకు తెలిపారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో నాయకుల భాగస్వామ్యం ప్రస్తుతం 25 వేలకు చేరిందని చంద్రబాబు వెల్లడించారు.



## బలహీనపడనున్న తుపాను

- నేడు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అతి భారీ వర్షాలు
- తమిళనాడు-పుదుచ్చేరి తీరానికి దగ్గరగా 'దిత్వా' తుపాను
- గంటకు 5 కిలోమీటర్ల వేగంతో ఉత్తర దిశగా పయనం
- రానున్న మూడు గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలహీనపడే అవకాశం
- దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమలోనూ వర్షాల ప్రభావం
- తమిళనాడు తీరానికి సముద్రపు అలల హెచ్చరిక

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో పలు జిల్లాలకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) భారీ వర్ష సూచన జారీ చేసింది. సోమవారం (డిసెంబర్ 1) రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఈ మేరకు ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... సోమవారం నెల్లూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే - మిగతా3లో

## ఏపీని సినిమా షూటింగ్‌ల ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతాం!

- 'ఆంధ్రా వ్యాలీ' గా ఏపీని తయారు చేస్తాం
- సినిమా, పర్యాటక రంగాల అభివృద్ధిపై మంత్రి కందుల దుర్గేష్
- రేపు, ఎల్లుండి ముంబయిలో జరిగే 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్'లో పాల్గొననున్న మంత్రి



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌ను సినిమా షూటింగ్‌లకు, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా 'ది ఏఐ ఎరా - బ్రిడ్జింగ్ క్రియేటివిటీ అండ్ కామర్స్' థీమ్ తో డిసెంబర్ 1, 2 తేదీల్లో ముంబయి జుహూలోని జేడబ్ల్యూ మారియట్ హోటల్ లో జరగనున్న ప్రతిష్టాత్మక 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ - 2025' లో పాల్గొనేందుకు ఆయన ఆదివారం రాజమహేంద్రవరం ఎయిర్ పోర్ట్ నుండి బయలుదేరారు. కాన్ఫెడరేషన్ - మిగతా3లో



## పరిశోధన రంగంలో భారత్ సత్తా చాటుతోంది

- మన్ కీ బాత్ 128వ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రపంచంలో ఏదైనా సాధించే సత్తా భారత్‌కు ఉంది
- మన యువత అసమాన శక్తి, బలమైన సంకల్పంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోంది
- కష్టతరమైన వాటిని కూడా భారత్ సాధిస్తోంది
- స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి సంస్కరణలతో భారత యువత వికసిత్ భారత్ కల సాకారం

## పార్లమెంట్‌లో 14 బిల్లులు ప్రవేశపెట్టనున్న కేంద్రం

- అణుశక్తి రంగంలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని అనుమతించడం ఈ బిల్లు ముఖ్య ఉద్దేశం
- భారత ఉన్నత విద్యా కమిషన్ బిల్లు 2025 కూడా ప్రాధాన్యత సంతరించుకున్నది
- పతిపాదిత అణుశక్తి బిల్లు 2025 ఇందులో కీలకమైనది



## వచ్చే నెలలో ఎగరనున్న తొలి విమానం!

### భోగాపురం విమానాశ్రయం సిద్ధం

- టెస్ట్ ఫ్లైట్‌కు సిద్ధమవుతున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం
- డిసెంబర్ చివరిలో లేదా జనవరిలో తొలి విమానం ఎగిరే అవకాశం
- ఇప్పటికే 92 శాతానికి పైగా పూర్తయిన నిర్మాణ పనులు
- కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు పర్యవేక్షణతో పనుల్లో అనూహ్య వేగం
- దేశంలోనే అతి పొడవైన రన్‌వేలలో ఒకటిగా 3.8 కి.మీ. రన్‌వే నిర్మాణం



**అమరావతి**

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే 92 శాతం పనులు పూర్తి కాగా, డిసెంబర్ చివరి వారం లేదా జనవరి మొదటి వారంలో టెస్ట్ ఫ్లైట్ నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా కింజరాపు రామ్మోహన్‌నాయుడు బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఈ ప్రాజెక్టు పనుల్లో అనూహ్యమైన వేగం కనిపిస్తోంది. ఆయన ప్రతి 15 రోజులకు ఒకసారి పనులను స్వయంగా పర్యవేక్షిస్తూ, గడువులోగా విమానాశ్రయాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. దేశంలోనే అతి పొడవైన రన్‌వేలలో ఒకటిగా నిలిచేలా 3.8 కిలోమీటర్ల రన్‌వే నిర్మాణం దాదాపు 99 శాతం పూర్తయింది. టెర్మినల్ భవనం 90%, ఏటీసీ టవర్ 72% పనులు పూర్తి - మిగతా3లో

## నక్సల్ ఉద్యమానికి మరో దెబ్బ...

- 37 మంది మావోయిస్టుల లొంగుబాటు
- ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో 37 మంది మావోయిస్టులు లొంగుబాటు
- వీరిలో 27 మందిపై మొత్తం రూ. 65 లక్షల రివార్డు
- ప్రభుత్వ 'పూనా మర్గం' పునరావాస విధానంతోనే మార్పు
- లొంగిపోయిన వారికి రూ. 50 వేల ఆర్థిక సాయం, ఇతర ప్రయోజనాలు
- గ్రామస్తుల మద్దతు కరువవడంతోనే లొంగుబాటని వెల్లడి



# పార్లమెంట్‌లో 14 బిల్లులు ప్రవేశపెట్టనున్న కేంద్రం



**న్యూఢిల్లీ:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో 14 బిల్లులు ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ప్రతిపాదిత అణుశక్తి బిల్లు 2025 ఇందులో కీలకమైనది. అణుశక్తి రంగంలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని అనుమతించడం ఈ బిల్లు ముఖ్య ఉద్దేశం. భారత ఉన్నత విద్యా కమిషన్ బిల్లు 2025 కూడా ప్రాధాన్యత సంతరించుకున్నది. యూనివర్సిటీలు, ఉన్నత విద్యా సంస్థలకు స్వయంప్రతిపత్తిని ప్రోత్సహించడానికి, పారదర్శక అక్రిడిటేషన్ విధానాలు, విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు బలమైన నియంత్రణ పర్యవేక్షణ కోసం కేంద్ర కమిషన్ ఏర్పాటు చేయడం లక్ష్యంగా ఈ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టనున్నది.

కాగా, ఇతర బిల్లుల జాబితాలో జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు 2025, దివాలా మరియు దివాలా కోడ్ (సవరణ) బిల్లు 2025, ఆర్డినెన్స్ స్థానంలో మణిపూర్ వస్తువులు, సేవల పన్ను (రెండవ సవరణ) బిల్లు 2025, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు 2025 ఉన్నాయి.

మరోవైపు కంపెనీల చట్టం 2013, ఎల్ఎల్‌పీ చట్టం 2008లోని నిబంధనలను సవరించడానికి ఉద్దేశించిన కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లు 2025, సెబీ చట్టం 1992, డిపాజిటరీల చట్టం 1996, సెక్యూరిటీ కాంట్రాక్టుల (నియంత్రణ) చట్టం 1956లను ఏకీకృత మార్కెట్ కోడ్‌గా ఏకీకృతం చేయడానికి ఉద్దేశించిన సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు 2025, బీమా చట్టాలు (సవరణ) బిల్లు 2025 కూడా ఈ జాబితాలో ఉన్నాయి.

కాగా, ఇటీవలి సుప్రీంకోర్టు పరిశీలనల తర్వాత సెక్షన్ 34తో సహా ఆర్బిట్రేషన్, రాజీ చట్టానికి సవరణలను ప్రతిపాదించే ఆర్బిట్రేషన్ మరియు రాజీ (సవరణ) బిల్లు 2025, సెంట్రల్ ఎక్సైజ్ (సవరణ) బిల్లు 2025, హెల్త్ సెక్యూరిటీ, నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025 కూడా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నది. అయితే వివాదం నేపథ్యంలో చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంతానికి నేరుగా రాష్ట్రపతికి అధికారం ఇచ్చే బిల్లు ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్నది.

# భానుడి తాకిడికి ఎ320 విమానాల విలవిల!




చిన్నపాటి పక్షుల ఢీ ఘటనల పట్లే కాకుండా చిన్నపాటి సాఫ్ట్‌వేర్ వైరుధ్యాల విషయంలోనూ విమాన సంస్థలు అప్రమత్తంగా ఉండాలని జెట్‌బ్లూ సంస్థకు చెందిన ఎయిర్‌బస్ ఎ320 ఎయిర్‌క్రాఫ్ట్ ఉదంతం స్పష్టంచేస్తోంది. అక్టోబరు 30న ఈ లోహవిహంగం పైలట్ ప్రమేయం లేకుండానే అనూహ్యంగా ఆకాశం నుంచి కిందకి జారిపోవడం మొదలైంది. ఎయిర్‌క్రాఫ్ట్‌లోని సాఫ్ట్‌వేర్‌పై తీవ్రస్థాయి సౌరరేడియోధార్మికత ప్రభావం చూపడమే దీనికి కారణమని తేలడం నిపుణులను విస్మయానికి గురిచేసింది. విమాన డిజైన్ సమయంలో మరింత పకడ్బందీగా వ్యవహరించాల్సిన ఆవశ్యకతను ఇది సూచిస్తోంది.

### ఎందుకీ సమస్య?

ఎ320 విమానాన్ని తొలిసారిగా 1984లో ప్రవేశపెట్టారు. ఫ్లై-బై-వైర్ అనే కంప్యూటరైజ్డ్ ఫ్లైట్ కంట్రోల్ వ్యవస్థ కలిగిన తొలి వాణిజ్య ఎయిర్‌క్రాఫ్ట్‌గా ఇది గుర్తింపు పొందింది.

నింగిలో ఈ విమాన గమనాన్ని మార్చాలనుకున్నప్పుడు పైలట్.. కాక్‌పిట్‌లోని నియంత్రణ వ్యవస్థలను నిర్దేశిత రీతిలో కదిలిస్తారు. దీనికి అనుగుణంగా కంట్రోల్ వ్యవస్థలు ఎలక్ట్రానిక్ సంకేతాలను పంపుతాయి.

ఈ సంకేతాలను ఎలివేటర్ అండ్ ఎయిలిరాన్ కంప్యూటర్ (ఈల్యాక్) ప్రాసెస్ చేస్తుంది. పైలట్ నిర్దేశానికి అనుగుణంగా ఎలివేటర్లు, ఎయిలిరాన్లను సర్దుబాటు చేస్తుంది. ఎలివేటర్‌లో కదలికల ద్వారా విమానాన్ని పైకి లేదా కిందకి వెళ్లేలా చేయవచ్చు. ఎయిలిరాన్లలో మార్పుల ద్వారా ఎయిర్‌క్రాఫ్ట్‌ను ఎడమ లేదా కుడి వైపునకు మళ్లించొచ్చు.

మొత్తంమీద ఈల్యాక్ వ్యవస్థ అనేది ఎలివేటర్, ఎయిలిరాన్లను నియంత్రించే మెదడు లాంటిది. ఇది గందరగోళానికి లోనైతే పైలట్ ప్రమేయం లేకుండానే ఈ రెండు వ్యవస్థల్లో మార్పులు జరిగి, విమాన గమనంలో ఆకస్మిక మార్పులు రావొచ్చు. ఫలితంగా ఎయిర్‌క్రాఫ్ట్ ఆకృతి పటిష్ఠతపై కూడా ప్రభావం పడొచ్చు. బోయింగ్ సంస్థకు చెందిన 737 మ్యాక్స్ విమానాల్లోనూ ఫ్లైట్ కంట్రోల్ సాఫ్ట్‌వేర్‌లో లోపాలు తలెత్తి, ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. దీంతో ఆ శ్రేణి విమానాలను సుదీర్ఘ సమయం పాటు నిలిపివేశారు.

### సాఫ్ట్‌వేర్‌లో లోపంతో..

ఎయిర్‌బస్‌కు చెందిన ఎ320 తరగతి విమానాల్లో ఎల్104 అనే సాఫ్ట్‌వేర్ వెర్షన్‌ను ప్రవేశపెట్టారు. ఈ సాఫ్ట్‌వేర్ తీవ్రస్థాయి సౌర జ్వాలల ప్రభావానికి లోనయ్యే అవకాశం ఉందని నిపుణులు తాజాగా పేర్కొన్నారు. దీనివల్ల.. అసాధారణ సందర్భాల్లో పైలట్ ప్రమేయం లేకుండానే ఎలివేటర్, ఎయిలిరాన్లలో ఆకస్మిక మార్పులు జరగొచ్చని తేల్చారు. జెట్‌బ్లూ విమానంలో ఎలివేటర్ ఇదేరీతిలో ఆకస్మికంగా మారడంతో విమానం వేగంగా కిందకి దిగిందని పేర్కొన్నారు. ఈ పరిణామం కొద్దిసేపే సాగింది. అయితే ఈ క్రమంలో విమాన డిజైన్ పరిమితులను అది దాటిపోయింది. ఈలోగా ఎయిర్‌క్రాఫ్ట్‌లోని ఆటోపైలట్.. దాని ప్రయాణ మార్గాన్ని సరిచేసింది.

### ఏమిటీ సౌరజ్వాలలు?

సూర్యుడి నుంచి వచ్చే ఆవేశిత రేణువులు, విద్యుదయస్కాంత తరంగాలను సౌర రేడియోధార్మికతగా పేర్కొంటారు. ఇందులో దృశ్యకాంతి, అతినీలలోహిత కిరణాలు, ప్రొటాన్లు, ఎలక్ట్రాన్లు వంటి ఆవేశిత రేణువులు ఉంటాయి. కొన్నిసార్లు సూర్యుడి నుంచి విస్ఫోటంలా తీవ్రస్థాయి జ్వాలలు, సౌర తుపాన్లు వెలువడతాయి. ఆ సమయంలో సౌర రేణువులు.. కాంతి వేగంతో భూమిని తాకుతాయి. అయితే భూమికి సంబంధించిన అయస్కాంత క్షేత్రం, దట్టమైన వాతావరణం వల్ల పుడమి మీదున్న జీవానికి, సాంకేతిక పరిజ్ఞానానికి సహజసిద్ధ రక్షణ లభిస్తోంది. విమానాలు ప్రయాణించే ఎత్తయిన ప్రదేశాల్లో ఈ రక్షణ ఒకింత తగ్గుతుంది. సౌర తుపాను బలంగా ఉన్నప్పుడు నేల నుంచి 8.5 కిలోమీటర్ల ఎత్తులో ఆవేశిత రేణువుల తాకిడి పెరిగి, లోహవిహంగాల ఎలక్ట్రానిక్స్‌పై ప్రభావం పడొచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో వేగంగా దూసుకొచ్చే సౌర రేణువులు విమాన ఎలక్ట్రానిక్ వ్యవస్థల్లోకి చొచ్చుకెళ్లే ప్రమాదం ఉంది. ఫలితంగా వాటి మెమరీ వ్యవస్థలోని బిట్‌లలో వైరుధ్యాలు తలెత్తుతాయి. దీన్ని 'బిట్ ఫ్లిప్' అంటారు. దీనివల్ల డేటా కరప్ట్ కావొచ్చు. ఫలితంగా ఎయిర్‌క్రాఫ్ట్‌లోని నేవిగేషన్, కమ్యూనికేషన్, ఫ్లైట్ కంట్రోల్ వ్యవస్థల్లో అవరోధాలు కలగొచ్చు. ఈ నేపథ్యంలో విమానాల డిజైన్‌లో సౌర రేడియోధార్మికతను చాలా ముఖ్యమైన అంశంగా పరిగణిస్తారు.

### మేల్కొలుపు

విమానాల్లో కీలక వ్యవస్థలకు రిడండెన్సీ ఏర్పాటు ఉంటుంది. ఫలితంగా.. ఒకటి విఫలమైతే మరొకటి అందుబాటులో ఉంటుంది. అయితే చిన్నపాటి సాఫ్ట్‌వేర్ మార్పులు కూడా విమానాన్ని దుర్బలంగా మార్చే వీలుందని జెట్‌బ్లూ ఘటన చెబుతోంది. సౌర జ్వాలలు, తుపాన్ల సమయంలో ఇది మరింత ప్రమాదకరంగా ఉంటుందని తేల్చింది. ప్రస్తుతం సౌర కాలచక్రంలో గరిష్ఠ స్థాయి నడుస్తోంది. ఈ సమయంలో సౌర తుపాన్ల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల ఏవియానిక్స్ వ్యవస్థల్లో అవరోధాలు, ఉపగ్రహ సేవల్లో ఆటంకాలు, జీపీఎస్ వ్యవస్థ కచ్చితత్వంలో తేడాలు, కొన్ని ప్రయాణ మార్గాల్లో కమ్యూనికేషన్ వ్యవస్థల్లో అవరోధాలు ఉత్పన్నం కావొచ్చు. ఈ నేపథ్యంలో ఎయిర్‌క్రాఫ్ట్ సాఫ్ట్‌వేర్‌లో రేడియోధార్మికతను తట్టుకునే వెసులుబాటు ఉండాలి. యాంత్రిక సంబంధ ముప్పులతోపాటు అంతరిక్ష ముప్పులనూ తట్టుకునేలా రిడండెన్సీని ఏర్పాటు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

# పరిశోధన రంగంలో భారత్ సత్తా చాటుతోంది

పరిశోధన రంగంలో భారత్ దూసుకుపోతున్నదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రపంచంలో ఏదైనా సాధించే సత్తా భారత్‌కు ఉందని చెప్పారు. మన్ కీ బాత్ 128వ ఎపిసోడ్‌లో ప్రసంగించిన ప్రధాని.. మన యువత అసమాన శక్తి, బలమైన సంకల్పంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని పేర్కొన్నారు.

గత 11 ఏళ్లలో విజ్ఞానం, క్రీడలు, సామాజిక సేవ, సంస్కృతి వంటి వివిధ రంగాల్లో యువత అద్భుతమైన ప్రతిభ కనబరిచారని ప్రధాని ప్రశంసించారు. కష్టతరమైన వాటిని కూడా భారత్ సాధిస్తోందని చెప్పారు. అంధుల మహిళా క్రికెట్ జట్టు ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టించిందని ప్రశంసించారు. స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి సంస్కరణలతో భారత యువత వికసిత్ భారత్ కలను సాకారం చేస్తారని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు ప్రధాని చెప్పారు.

కొన్ని రోజుల క్రితం సోషల్ మీడియాలోని ఓ వీడియో తన దృష్టిని ఆకర్షించిందని ప్రధాని చెప్పారు. అంగారక గ్రహంపై ఉన్న వాతావరణ పరిస్థితులను కృత్రిమంగా రూపొందించిన చోట డ్రోన్లను ఎగరవేయడానికి మన యువత ప్రయత్నించారని అన్నారు. జీపీఎస్ మద్దతు లేక డ్రోన్‌లు నేలకూలుతున్నప్పటికీ.. పుణెకు చెందిన విద్యార్థుల బృందం పట్టుదలతో పలుమార్లు యత్నించి డ్రోన్లు కొంత సమయం ఎగిరేలా చేసినట్లు వెల్లడించారు. యువతలో ఉన్న ఇలాంటి గొప్ప సంకల్ప బలమే దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చేందుకు తోడ్పడుతుందన్నారు.



## నక్సల్ ఉద్యమానికి మరో దెబ్బ



దంతెవాడ:ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దంతెవాడ జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న 'లోన్ వర్రాటు', 'పూనా మర్గం' (పునరావాసం ద్వారా పునరుజ్జీవనం) పథకాలకు ఆకర్షితులై 37 మంది మావోయిస్టులు ఆదివారం లొంగిపోయారు. వీరిలో 27 మందిపై మొత్తం రూ. 65 లక్షల రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు. హింసామార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ పునరావాస విధానంపై తమకు పూర్తి నమ్మకం ఉందని లొంగిపోయిన మావోయిస్టులు పేర్కొన్నారు. దంతెవాడలోని డీఆర్‌జీ కార్యాలయంలో పోలీసు, సీఆర్‌పీఎఫ్ ఉన్నతాధికారుల సమక్షంలో వీరు లొంగిపోయారు. వీరిలో 12 మంది మహిళలు కూడా ఉన్నారు. వారి నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ మాట్లాడుతూ.. "మా నిరంతర ప్రయత్నాలు, స్థానిక ప్రజల మద్దతు ఫలించాయి. అడవుల్లో జీవించడం కష్టంగా మారిందని, పోలీసులు అన్ని ప్రాంతాలకు చేరుకుంటున్నారని, గ్రామస్తుల నుంచి కూడా మద్దతు లభించడం లేదని లొంగిపోయిన వారు చెబుతున్నారు" అని వివరించారు. లొంగిపోయిన వారిలో కొందరు సీనియర్ మావోయిస్టు కమాండర్లకు బాడీగార్డులుగా పనిచేసిన వారు కూడా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పునరావాస విధానం ప్రకారం లొంగిపోయిన వారికి రూ. 50,000 ఆర్థిక సాయంతో పాటు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ, వ్యవసాయ భూమి వంటి అదనపు ప్రయోజనాలు అందిస్తారు. గత 20 నెలల్లో దంతెవాడ జిల్లాలో 165 మంది రివార్డు ఉన్న మావోయిస్టులతో సహా మొత్తం 508 మంది లొంగిపోయారని అధికారులు తెలిపారు. ఈ పరిణామం హింసారహిత బస్తర్ దిశగా వేసిన మరో కీలక అడుగు అని వారు అభివర్ణించారు.

## అఖిలపక్ష సమావేశం నిర్వహించిన కేంద్రం..

## పలు అంశాలపై గళమెత్తనున్న ప్రతిపక్షం



**న్యూఢిల్లీ:** సోమవారం నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదివారం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. పార్లమెంట్ సమావేశాల గడువు, ప్రవేశపెట్టనున్న బిల్లులతో పాటు ప్రతిపక్షాలు లేవనెత్తనున్న అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. పార్లమెంట్ హౌస్‌లో జరిగిన అఖిలపక్ష సమావేశానికి కేంద్ర ప్రభుత్వం తరపు సీనియర్ మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు, జేపీ నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పాల్గొన్నారు. ప్రతిపక్షం తరుపున కాంగ్రెస్ నేతలు జైరామ్ రమేష్, గౌరవ్ గొగోయ్, ప్రమోద్ తివారీ, ఆర్జేడీకి చెందిన మనోజ్ ఝా, డీఎంకే ఎంపీ టీఆర్ బాలు, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన డెరెక్ ఓ'బ్రియన్, కళ్యాణ్ బెనర్జీ, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ఎంపీ ఈటీ మొహమ్మద్ బషీర్ తదితర నేతలు పాల్గొన్నారు. కాగా, పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1న ప్రారంభమై డిసెంబర్ 19న ముగుస్తాయి. ఈ ఏడాది 15 సమావేశాలకు షెడ్యూల్ చేశారు. సాధారణంగా జరిగే 20 సమావేశాల కంటే ఈ సంఖ్య గణనీయంగా తగ్గింది. మరోవైపు ఎన్నికల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ (సర్), ఢిల్లీ కారు బాంబు పేలుడు, ప్రభుత్వ విదేశాంగ విధానాలు, ఇతర అంశాలపై గళమెత్తేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి. అయితే సమావేశాల వ్యవధి తక్కువగా ఉండటంతో సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరించాలని ప్రభుత్వం కోరింది.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం...

## 11 మంది దుర్మరణం

**శివగంగ జిల్లా తిరుపత్తూర్ సమీపంలో ఘటన**

**కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో పెరగనున్న మృతుల సంఖ్య**

**వారం రోజుల వ్యవధిలోనే ఇది రెండో పెద్ద బస్సు ప్రమాదం**



తమిళనాడులో ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శివగంగ జిల్లాలోని తిరుపత్తూర్ సమీపంలో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో ఒక చిన్నారితో సహా 11 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళితే, ఒక బస్సు తిరుప్పూర్ నుంచి కారైకుడి వస్తుండగా... మరో బస్సు కారైకుడి నుంచి దిండిగల్‌కు ప్రయాణిస్తోంది. తిరుపత్తూర్ వద్దకు రాగానే ఈ రెండు బస్సులు ఢీకొన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రులను శివగంగ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడులో వారం రోజుల వ్యవధిలోనే ఇలాంటి ఘోర ప్రమాదం జరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం. నవంబర్ 24న తెన్కాశి జిల్లాలో రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొన్న ఘటనలో ఐదుగురు మహిళలు సహా ఆరుగురు మరణించగా, 56 మంది గాయపడ్డారు. ఆ ప్రమాదానికి డ్రైవర్ అతివేగమే కారణమని పోలీసులు నిర్ధారించారు. ఆ ఘటనలో మృతుల కుటుంబాలకు సీఎం ఎంకే స్టాలిన్ రూ. 3 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

# 5 ప్యాకేజీలుగా ఆర్ఆర్ఆర్ పనులు

-మొదటిపేజీ తరువాయి

పద్ధతిలో చేపట్టనున్నారు. ఈ పనులకు సంబంధించిన బిడ్లను సమర్పించాలని ఎన్హెచ్ఏఐ శనివారం ఆహ్వాన నోటీసులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన బిడ్లను 2026 జనవరి 15 వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 16న అధికారులు సాంకేతిక బిడ్లను తెరుస్తారు. ఈ వ్యవహారాన్ని పర్యవేక్షించడానికి ఎన్హెచ్ఏఐ ముగ్గురు విశ్రాంత అధికారులతో స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో విశ్రాంత ఐపీఎస్ అధికారి పర్వేజ్ హయత్, విశ్రాంత ఇండియన్ ఆడిట్, ఎకౌంట్ సర్వీసు అధికారి రాజ్వీర్ సింగ్, షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మాజీ సీఎండీ అరుణ్కుమార్ ఉన్నారు. ఎన్హెచ్ఏఐ టెండర్లను పిలిచినప్పటికీ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ ఎప్రైజల్ కమిటీ(పీపీపీఏసీ) ఆమోదం పొందాల్సి ఉంటుంది. ఈ పీపీపీఏసీ ఆమోదం నాటికి మొత్తం ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని జీఎస్టీ మినహాయించారు. ఇలా మినహాయించి రూ.9,590.5 కోట్లుగా చూపించారు. భూసేకరణ, రోడ్డు నిర్మాణ వ్యయం, ఇతర ఖర్చులను కలిపి ఈ ప్రాజెక్టు మొత్తానికి ఎన్?హెచ్?ఏఐ రూ.15,627 కోట్లను వెచ్చిస్తోంది.



### ఎలైన్మెంట్ మాత్రం అదే

గతేడాది డిసెంబర్లో గ్రీన్ఫీల్డ్ రీజినల్ ఎక్స్ప్రెస్వేగా 4 వరుసల రహదారి కోసం ఎన్హెచ్ఏఐ టెండర్లను పిలిచింది. తర్వాత ట్రాఫిక్ సర్వేకు అనుగుణంగా ఆరు వరుసల రహదారిగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. ఇప్పుడు నాలుగు వరుసల రహదారినే ఆరు వరుసలుగా విస్తరించనున్నారు. ఎలైన్మెంట్లో ఎలాంటి మార్పూ ఉండదు.

### మొత్తం 1,933.20 హెక్టార్ల భూసేకరణ

రహదారిని గంటకు 120 కి.మీ. వేగంతో ప్రయాణించేలా నిర్మించనున్నారు. ఇందులో మొత్తం 187 అండర్ పాస్లు, నాలుగు ఆర్వోబీలు, 26 పెద్ద వంతెనలు, 81 చిన్న వంతెనలు, 400 వరకు కల్వర్టులను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఆరు చోట్ల విశ్రాంత గదులను ఏర్పాటు చేస్తారు. ఈ రహదారికి 1,933.20 హెక్టార్ల భూసేకరణ చేశారు.

### షరతులతో టెండర్లకు ఆహ్వానం

గతేడాది పిలిచిన నాలుగు వరుసల రహదారి పనుల టెండర్లలో బిడ్లు పొందిన సంస్థలు రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని, ఐదేళ్ల పాటు నిర్వహణ బాధ్యతను చేపట్టాలని షరతు పెట్టింది. తాజాగా ఆరు వరుసల రహదారికి పిలిచిన బిడ్ ఆహ్వాన నోటీసులో ఈ నిబంధన అంశాన్ని కనీసం ప్రస్తావించలేదు. ఇప్పటికే తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణ వేగం తగ్గింది. ఇందుకు కారణాలు లేకపోలేదు. భూసేకరణ వంటి సమస్యలు ఎదురవుతున్నాయి.

# గ్రేటర్లో మరిన్ని మల్టీ లెవల్ పార్కింగ్ స్టేషన్లు

**బంజారాహిల్స్:** రానున్న రోజుల్లో గ్రేటర్ పరిధిలో పర్యాటక ప్రదేశాలు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో మరిన్ని మల్టీ లెవల్ పార్కింగ్ స్టేషన్లు నిర్మిస్తామని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. శనివారం బంజారాహిల్స్లోని కేబీఆర్ పార్కు వద్ద జీహెచ్ఎంసీ, నవ నిర్మాణ్ సంస్థ సంయుక్తంగా నిర్మించిన మల్టీ లెవల్ పార్కింగ్ వ్యవస్థను ఎంపీ అనిల్కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపిన ఆరు నెలల్లోనే మల్టీ లెవల్ పార్కింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. తక్కువ స్థలంలో ఎక్కువ కార్లు నిలిపేలా స్మార్ట్ కార్ పార్కింగ్ వ్యవస్థను రానున్న రోజుల్లో నగరంలో మరిన్ని చోట్ల పీపీపీ పద్ధతిలో నిర్మిస్తామన్నారు. కేబీఆర్ పార్కు వద్ద నిర్మించిన ఈ పార్కింగ్ సిస్టమ్లో ఒకేసారి 72 కార్లు పార్కింగ్ చేసే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, కార్పొరేటర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## మేజర్ పంచాయతీల్లో సర్పంచ్ పదవికి ఫుల్ డిమాండ్

# ఖర్చుకు వెనకాడని రియల్టర్లు

పల్లెలు, గ్రామాల్లో ఓట్ల జాతర మొదలైంది. మొదటి విడత ఎన్నికలు జరిగే పంచాయతీల్లో నామపత్రాల దాఖలు గడువు శనివారంతో ముగిసింది. మేజర్ పంచాయతీల్లో సర్పంచి పదవికి బరిలో నిలిచే అభ్యర్థులు అసెంబ్లీ ఎన్నికల తరహాలో ఉండే ప్రచార హంగామాతో నామినేషన్లను రిటర్నింగ్? అధికారికి సమర్పించారు. నామపత్రాల దాఖలు రోజునే ఎన్నికల సంఘం నిర్దేశించిన ఖర్చును దాటేస్తున్నారు. తమకున్న పరిధిని దాటి హామీలు గుప్పిస్తున్నారు. రూ.కోట్లు వ్యయం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. రియల్? ఎస్టేట్? వ్యాపారం కొనసాగుతున్న గ్రామాలు, పరిశ్రమలున్న పల్లెల్లో సర్పంచి పదవిని కైవసం చేసుకునేందుకు అన్ని పార్టీల నాయకులు పెద్దఎత్తున ఖర్చు చేసేందుకు వెనుకాడని పరిస్థితి నెలకొంది.

### స్థిరాస్తి వ్యాపారమున్న ప్రాంతాల్లో అధికం

సంగారెడ్డి, పటాన్చెరు వంటి నియోజకవర్గాలు, హత్నూర మండలంలోని మేజర్ పంచాయతీలున్న గ్రామాల్లో అభ్యర్థులు భారీగా వ్యయం చేసేందుకు సమాయత్తమవుతున్నారు. ఈ దిశగా హామీలను ప్రజలపై గుప్పిస్తున్నారు. హెచ్ఎండీఏ (హైదరాబాద్? మెట్రోపాలిటన్? డెవలప్?మెంట్ అథారిటీ) పరిధిలో ఉన్న ప్రాంతాల్లో స్థిరాస్తి వ్యాపారం జోరుగా సాగుతోంది. దీంతో ఈ పల్లెల్లో పోరు అన్నింటికంటే రసవత్తరంగా మారే అవకాశం ఉంది.

మెదక్ జిల్లాలోని మొదటి విడతలో జరిగే ఎన్నికల్లో రేగోడ్,



పెద్దశంకరంపేట, టేక్మల్, అల్లాదుర్గం వంటి పంచాయతీల్లో రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు వ్యయం చేసేందుకు అభ్యర్థులు సర్వసన్నద్ధంగా ఉన్నట్లు ప్రకటిస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో మొదటి విడత ఎన్నికలు జరిగే కొన్ని మండల కేంద్రాలలో భారీగా పోటీ నెలకొంది. వర్గల్ మండలంలోని గౌరారం, ములుగు మండలం కొత్తూరు, మర్కుక్ మండల కర్కపట్లలో సర్పంచి పదవుల కోసం ఎంత వ్యయం అయినా సరే భరించేందుకు అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారు.

### ఏకగ్రీవాల కోసం

ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు గ్రామపంచాయతీల్లో సర్పంచి పీఠాలను ఏకగ్రీవంగా కైవసం చేసుకునేందుకు పలువురు అభ్యర్థులు భారీగా ఖర్చు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. సిద్దిపేట జిల్లాలోని జగదేవ్పూర్, రాయిపోల్, వర్గల్ మండలాల్లోని కొన్ని చోట్ల ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకొని కేవలం ఒక్కరే నామపత్రాలు దాఖలు చేసినట్లు సమాచారం. ఏకగ్రీవం కోసం రూ.15 లక్షల నుంచి రూ.35 లక్షల వరకు వెచ్చించినట్లు తెలుస్తోంది. హత్నూర మండలంలోని రెండు తండాల్లో ఏకంగా ఎన్నికలు లేకుండానే పదవులు దక్కించుకునేందుకు ఎత్తులు వేస్తున్నట్లు సమాచారం.

### దెబ్బతీసిన రిజర్వేషన్లు

సర్పంచులుగా పోటీ చేయాలని చాలా మంది రెండేళ్ల నుంచి ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూశారు. ఆయా గ్రామాల్లో సర్పంచి స్థానాలకు ఇటీవల ప్రకటించిన రిజర్వేషన్ అభ్యర్థులకు అనుకూలంగా రాకపోవడంతో వారు తీవ్ర నిరాశకు లోనయ్యారు. దీంతో ఆశావహులు తగ్గడంతో ప్రధానంగా పలు గ్రామాల్లో ప్రధాన పార్టీల నుంచి బలమైన అభ్యర్థులే కనిపించడం లేదు. దీంతో స్వతంత్ర్య అభ్యర్థుల వైపు రాజకీయ పార్టీల చూపు మళ్లింది. స్థానిక కార్యకర్తల బలంతో గెలిపించాలని ప్రయత్నాలు చేస్తున్నారు.

గ్రామాల్లో యువత నుంచి పెద్దల వరకు ఎన్నికలపై రాత్రి, పగలు పోటీలో ఉండే అభ్యర్థులపై సమూహంగా చర్చలు సాగిస్తున్నారు. ఈసారి సర్పంచిగా ఎవరు నిలబడుతున్నారు, ఎవరూ పోటీకి సరైన వారు, ఎవరికి మద్దతు ఇవ్వాలి అనే చర్చలు నడుస్తున్నాయి. పార్టీలు, కులసంఘాల నాయకులు

# బేకర్స్ ఫన్లో సందడిగా కేక్ మిక్సింగ్

**ఉత్సాహంగా పాల్గొన్న పిల్లలు, పెద్దలు**

**డ్రైఫ్రూట్స్ను ప్రత్యేక సిరప్తో కలిపిన పిల్లలు**

**ప్రీక్రిస్మస్, క్రిస్మస్, కొత్త సంవత్సర వేడుకలకు సిద్ధం**

**హైదరాబాద్:** త్వరలో రాబోతున్న ప్రీ క్రిస్మస్, క్రిస్మస్, కొత్త సంవత్సరాలకు ఇప్పటినుంచే రంగం సిద్ధమవుతోంది. నగరంలోని తెల్లాపూర్లో గల బేకర్స్ ఫన్లో కేక్ మిక్సింగ్ సందడి మొదలైంది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి దాదాపు 30 మంది వరకు పిల్లలు, పెద్దలు అందరూ ఈ కార్యక్రమానికి వచ్చి ఎంతో ఉత్సాహంగా కేక్ మిక్సింగ్లో పాల్గొన్నారు. ఒకప్పుడు పాశ్చాత్య దేశాలకే పరిమితమైన ఈ కేక్ మిక్సింగ్ ఈవెంట్.. ఇటీవలి కాలంలో మన నగరంలోనూ పెద్దపెద్ద హొటళ్లలో నిర్వహిస్తున్నారు. తెల్లాపూర్లోని బేకర్స్ ఫన్ యాజమాన్యం ఈసారి వినూత్నంగా కస్టమర్లతోనే ఈ కేక్ మిక్సింగ్ చేయించారు. జీడిపప్పులు, బాదం పప్పులు, కిస్మిస్లు, డ్రైడ్ కివీ.. ఇంకా అనేక రకాల డ్రైఫ్రూట్స్ అన్నింటినీ తీసుకుని, వాటిని బేకర్స్ ఫన్ వారి ప్రత్యేకమైన సిరప్తో బాగా కలిపారు. దానికితోడు పలు రకాల రంగులతో ఉండే చెర్రీస్ తీసుకుని.. వాటితో బేకర్స్ ఫన్ లోగోను కూడా రూపొందించారు. ఈ సిరప్లో వీటన్నింటినీ దాదాపు నెల రోజుల పాటు నానబెడతారు. తర్వాత తయారుచేసే రిచ్ ప్లమ్ కేక్లో



వీటిని కలిపి బేక్ చేస్తారు. అసలు తాము ఈ కొత్త సంవత్సర, క్రిస్మస్ కేకులు ఎలా తయారుచేస్తామన్న విధానాన్ని కస్టమర్లకు కూడా తెలియజేయడం, వారిని కూడా ఈ యాక్టివిటీలో భాగస్వాములను చేయడం కోసమే కేక్ మిక్సింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు కంపెనీ డైరెక్టర్ శ్రీమతి హారిక తెలిపారు. ఈ సందర్భంగా వచ్చిన కస్టమర్లందరితో కొన్ని సరదా కార్యక్రమాలు నిర్వహించి, అందరికీ బహుమతులు కూడా పంచారు.

## తెలంగాణ పంచాయతీ ఎన్నికలు...

## తొలి విడతకు వెల్లువెత్తిన నామినేషన్లు

-మొదటిపేజీ తరువాయి

82,276 నామినేషన్లు దాఖలయ్యాయని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదివారం వెల్లడించింది. ప్రస్తుతం అధికారులు నామినేషన్ల పరిశీలన ప్రక్రియ చేపట్టారు. అర్హులైన అభ్యర్థుల జాబితాను ఆదివారం రాత్రికి ప్రకటించే అవకాశం ఉంది. నామినేషన్లపై అభ్యంతరాలను డిసెంబర్ 1న స్వీకరించి, 2వ తేదీన పరిష్కరిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 4 చివరి తేదీ. షెడ్యూల్ ప్రకారం తొలి విడత పోలింగ్ డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తారు. రాష్ట్రంలో మొత్తం 12,728 గ్రామ పంచాయతీలకు, 1,12,242 వార్డులకు మూడు దశల్లో (డిసెంబర్ 11, 14, 17) ఎన్నికలు నిర్వహిస్తున్నారు. 15వ ఆర్థిక సంఘం నుంచి గ్రామ పంచాయతీలకు రావాల్సిన రూ.3,000 కోట్ల నిధులు 2026 మార్చి 31కి మురిగిపోనున్న నేపథ్యంలో, రాష్ట్ర కేబినెట్ ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తుది తీర్పు వచ్చిన తర్వాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై నిర్ణయం తీసుకోనున్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా, బీసీలకు 17.08 శాతం రిజర్వేషన్లు కేటాయించారు.

## రోడ్డు ప్రమాదాలే జరగకుండా ప్రణాళిక




-మొదటిపేజీ తరువాయి

కలిగిస్తున్నాయి. తెలంగాణలో ప్రతీ ఏటా సగటున 22,000 నుంచి 23,000 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అందులో 7,500 నుంచి 7,800 మంది మరణిస్తున్నారు. 4,40,000 పైగా గాయపడుతున్నారు.

### ప్రపంచస్థాయి ట్రాన్స్పోర్ట్ అకాడమీకి సన్నాహాలు

తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచస్థాయి ట్రాన్స్పోర్ట్ అకాడమీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రణాళిక తయారు చేసింది. ఇందులో డ్రైవింగ్, రోడ్సేఫ్టీలో ప్రత్యేక నైపుణ్య కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలోని ఐదు లక్షల మంది భారీ వాహనాల డ్రైవర్లకు దశలవారీగా శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకుగాను డ్రైవింగ్ ట్రైనింగ్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్(ఐడీటీఆర్)లు ఏర్పాటు చేయనున్నారు.

### జాతీయ రహదారుల్లో పీపీపీ విధానం

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రక్ టెర్మినల్స్, పార్కింగ్ యార్డులను డ్రై పోర్టులుగా అభివృద్ధి చేస్తారు. దీనికోసం విజయవాడ, కర్నూలు, వరంగల్, నిజామాబాద్, ముంబయి జాతీయ రహదారుల్లోని ప్రాంతాలను గుర్తించి పీపీపీ విధానంలో అభివృద్ధి చేస్తారు. హైదరాబాద్లో ట్రాఫిక్ రద్దీ తగ్గించటం కోసం, ప్రయాణికులకు పీపీపీ ద్వారా మెరుగైన సౌకర్యాన్ని ప్రైవేట్ బస్ స్టేషన్ల నిర్మాణం ద్వారా చేపడతారు. కాలుష్య సమస్య నివారించటానికి పబ్లిక్, ప్రైవేట్, కమర్షియల్ ట్రాన్స్పోర్ట్ రంగాల్లో 2047 నాటికి 50 శాతం వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చాలన్నది లక్ష్యం. రాష్ట్రంలో ఆర్టీఓ కార్యాలయాలను పూర్తిస్థాయి డిజిటల్ సేవలు అందించేలా ఆధునికీకరించనున్నారు.

ఎలక్ట్రానిక్ ఎన్ఫోర్స్మెంట్, ఏఐ సేఫ్టీ సిస్టమ్ : రోడ్డు ప్రమాదాల్లో మరణాలను 2035 నాటికి 50 శాతం తగ్గించడమనేది ప్రభుత్వం మొదటి లక్ష్యం. 2047 నాటికి సున్నా మరణాలు సాధించడం అనేది అంతిమ లక్ష్యం. వీటి సాధనకు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రానిక్ ఎన్ఫోర్స్మెంట్ ఏఐ ఆధారిత సేఫ్టీ వ్యవస్థలను ప్రవేశపెట్టాలనే ప్రణాళిక తయారు చేసింది. ఇందుకు ఏఐ ఆధారిత ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్(ఏఎన్పీఆర్) కెమెరాలను ఏర్పాటు చేస్తారు. స్పీడ్ మానిటరింగ్, ప్రమాద ప్రాంతాలను సరిదిద్దడానికి సెంట్రల్ ఎన్ఫోర్స్మెంట్ కమాండ్ సెంటర్స్ ఉంటాయి.

### మహిళలు, పిల్లల భద్రతకు

మహిళలు, పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకొని 24/7 పర్యవేక్షణకు ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సిద్ధం చేయనున్నారు. ఇది వెహికిల్ లోకేషన్ ట్రాకింగ్ డివైజ్(వీఎల్టీడీ)ల ద్వారా మహిళలు, పిల్లలు, ఇతరులు ప్రయాణించే వాహనాలను 24 గంటలు పర్యవేక్షించటానికి ఉపయోగపడుతుంది. దీని కోసం నిర్భయ కమాండ్ సెంటర్ ఏర్పాటు చేస్తారు. వీఎల్టీడీ ఉన్న అన్ని వాహనాల సమగ్ర సమాచారాన్ని దీనికి అనుసంధానిస్తారు. షీ టీమ్స్, అత్యవసర సేవలతో ఎస్ఓఎస్ ఎలర్ట్ అనుసంధానం చేస్తారు.

## భవిష్యత్తు కోసం పారదర్శక పాలసీలు



-మొదటిపేజీ తరువాయి

చేపడుతున్నామన్నారు. నెట్ జీరో సిటీ, కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్ను మార్చాలని ఆయన పేర్కొన్నారు. కోర్ అర్బన్ రీజియన్లో సంక్షోభాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

### మరిన్ని విమానాశ్రయాలు వస్తాయి

కోర్ అర్బన్ రీజియన్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టార్గా మారుస్తున్నామని, దీన్ని యూనిట్గా పరిగణనలోకి తీసుకుని చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవేలు, బుల్లెట్ రైళ్ల కోసం కేంద్రాన్ని ఒప్పిస్తున్నామన్నారు. తెలంగాణకు మరిన్ని విమానాశ్రయాలు రావాల్సి ఉందన్నారు. తెలంగాణలో మరో 4 విమానాశ్రయాలు తీసుకువస్తున్నట్లు తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, రామగుండంలో ఎయిర్పోర్టులు త్వరలో రాబోతున్నాయన్నారు.

### క్యూర్, ప్యూర్, రేర్ పాలసీలు

హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే కోసం కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిందని రేవంత్? రెడ్డి అన్నారు. హైవేలు, పోర్టులు, ఎయిర్పోర్టు కనెక్టివిటీ ద్వారా పెట్టుబడులను ఆకర్షించనున్నట్లు తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తామని, కొత్తగా క్యూర్, ప్యూర్, రేర్ పాలసీలు తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. మూడు అంశాలతో తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ను తయారు చేస్తున్నామన్నారు. ఆదాయం పెంచి పేదలకు పంచే విధానంతో బలమైన ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తయారు చేస్తామన్నారు.

### ఉప్పల్ స్టేడియంలో మెస్సీ ఫుట్బాల్

డిసెంబర్ 10, 11, 12 తేదీల్లో విజన్ డాక్యుమెంట్ స్టాళ్లను నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. విజన్ డాక్యుమెంట్ స్టాళ్లను పెద్దఎత్తున ప్రజలు సందర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. డిసెంబర్ 13న ఫుట్బాల్ దిగ్గజం మెస్సీ హైదరాబాద్ వస్తున్నారని, ఉప్పల్ స్టేడియంలో ఫ్రెండ్లీ ఫుట్బాల్ మ్యాచ్లో ఆయన ఆడతారని తెలిపారు.

## సంపాదకీయం

# కన్నడలో కుర్చీలాట

కర్ణాటక రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. మొన్నటిదా కా అధిష్ఠానం మాటకు కట్టుబడి ఉన్నామని అటు సీఎం సిద్ధరామయ్య.. ఇటు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ గంభీరంగా పేర్కొన్నప్పటికీ లోలోపల మాత్రం ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. హైకమాండ్ మాటకు కట్టుబడి ఉన్నానని పేర్కొన్న డీకే శివ కుమార్ తాజాగా తన 'ఎక్స్' ఖాతాలో 'ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడ మే ప్రపంచంలో పెద్ద శక్తి' అని ట్వీట్ చేశారు. దీనికి కౌంటర్‌గా సిద్ధరామయ్య.. 'మేము కర్ణాటకకు ఇచ్చిన మాట కేవలం నినాదం కాదు.. అదే మాకు సర్వస్వం' అని ట్వీట్ చేశారుఈ పరిణామాల నేపథ్యంలోనే కన్నడ రాజకీయం ఢిల్లీకి మారింది. 2023లో కర్ణాటకకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీకి మించి 23 సీట్లు అధికంగా సాధించి కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చింది. కర్ణాటకలో కాంగ్రెస్ విజయానికి సిద్ధరామయ్యతో పాటు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడైన డీకే శివకుమార్ శక్తికి మించి పనిచేశారు. దీంతో ఐదేళ్ల పాలనలో రెండున్నరేళ్లు పూర్తి కాగానే అధికార మార్పిడి జరగాలని ఒప్పందం కుదిరింది. ఒప్పందం మేరకు సిద్ధరామయ్య ఈ ఏడాది నవంబర్ వరకు ముఖ్యమంత్రిగా కొనసాగి ఆ తర్వాత సీఎం పగ్గాలను డీకేకు అప్పగించాలికానీ సిద్ధరామయ్య పార్టీ కేంద్ర నాయకత్వంతో భేటీ అయ్యి ఐదేళ్లు తానే సీఎంగా ఉండేలా అనుమతులు తెచ్చుకోవడంలో తన వంతు ప్రయత్నాలు కొనసాగిస్తూ వచ్చారు. ఇదే సమయంలో డిప్యూ టీ సీఎంగా ఉన్న డీకే శివకుమార్ కూడా సీఎం కుర్చీని వదులుకునేందుకు సిద్ధంగా లేరనిపించింది. నిజానికి కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంలో డీకే పాత్ర మరువలేనిది. రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా అన్ని వర్గాలను కలుపుకుని పోయి సమన్వయంతో వ్యవహరించి పార్టీని విజయపథంలో నడిపించారు. అయితే అపార పరిపాలన అనుభవం కలిగిన సిద్ధరామయ్యకే సీఎం పదవి ఇచ్చేందుకు అధిష్ఠానం మొగ్గుచూపింది. హైకమాండ్ ఆదేశాలను తాను శిరసావహిస్తానని డీకే చెప్పడంతో సమస్య చల్లబడినట్లుగా అనిపించింది. ఈ నవంబర్ 20తో కర్ణాటకలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తి కావడంతో అధికార మార్పిడి అంశం మరోసారి తెరమీదకు వచ్చింది. శివకుమార్‌ను పొలిటికల్ మాస్టర్ మైండ్‌గా అభివర్ణించినప్పటికీ.. పాలన విషయంలో సిద్ధరామయ్య ఒక మెట్టు ముందు ఉంటారు. జనతాదళ్ నుంచి బహిష్కరణకు గురై 2006లో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సిద్ధరామయ్య పార్టీలో అగ్రస్థానానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి పీఠం కోసం సిద్ధరామయ్య , డీకే శివకుమార్ మధ్య పోరు కొనసాగుతుండగా ఉప ముఖ్యమంత్రికి పదోన్నతి కల్పించాలని కోరేందుకు ఆయన మద్దతుదారులు ఢిల్లీకి క్యూ కడుతున్నారు. కాగా పార్టీ అధిష్టానం నిర్ణయిస్తే ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతానని సిద్ధరామయ్య సోమవారం వెల్లడించారు. ఇప్పటికే ఢిల్లీలో మకాం వేసిన కొందరు ఎమ్మెల్యేలకు అదనంగా డీకే శిబిరానికి చెందిన మరో ఆరుగురు ఎమ్మెల్యేలు సోమవారం ఢిల్లీ చేరుకోగా మరికొందరు కూడా హస్తిన బాట పట్టనున్నట్లు తెలుస్తోంది. కాగా నాయకత్వ మార్పుపై పార్టీ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకుంటుందని, దాన్ని తనతోపాటు డిప్యూటీ సీఎం కూడా అంగీకరించక తప్పదని సిద్ధరామయ్య విలేకరులకు చెప్పారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయానికి మేము కట్టుబడి ఉంటాం.నవంబర్ 20వ తేదీతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లు పూర్తి కావడంతో ముఖ్యమంత్రి మార్పు జరగవచ్చని జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. మరోవైపు తాను కూడా ముఖ్యమంత్రి రేసులో ఉన్నానంటూ మాజీ కేపీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర హోం మంత్రి జీ పరమేశ్వర ప్రకటించడం కలకలం రేపుతోంది.ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాటలు తనకు వేద వాక్యం లాంటివని శివకుమార్ సోమవారం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు గురించి జోరుగా ఊహాగానాలు సాగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయిస్తే తాను ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతానని, అధిష్టానం తీసుకునే ఏ నిర్ణయానికైనా తాను, డీకే శివకుమార్ కట్టుబడి ఉండాల్సి ఉంటుందని సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలపై సోమవారం విలేకరులు ప్రశ్నించినపుడు తాను కూడా ముఖ్యమంత్రి ప్రకటనతో ఏకీభవిస్తున్నానని డీకే చెప్పారు.2013లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంతో పాటు సీఎంగా ఐదేళ్ల పాటు ప్రభుత్వాన్ని సమర్థంగా నడిపించారు. ఇటు సిద్ధూ.. అటు డీకేల్లో ఉన్న ప్రత్యేక లక్షణాలే ఇవాళ హైకమాండ్‌కు సీఎం మార్పు తలనొప్పిగా మారిపోయింది. 2006లో బీజేపీ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి.పాలనా ఒప్పందంలో భాగంగా రెండున్నరేళ్లు పూర్తయిన తర్వాత జేడీఎస్ అధినేత కుమారస్వామి అయిష్టంగానే సీఎం పదవి నుంచి తప్పుకొని ఆ బాధ్యతలు బీఎస్ యడ్యూరప్పకు అప్పగించారు. ప్రస్తుతానికి సీఎం సిద్ధరామయ్య పదవికి ఎలాంటి ముప్పు లేదని తెలుస్తోంది. కర్ణాటక రాష్టంలో ఓబీసీలదే రాజ్యమని కాంగ్రెస్ అధిష్ఠానానికి తెలుసని నివేదికలు చెబుతున్నాయి ఆయనకు అహింద వర్గంతో పాటు పార్టీలోని 100 మందికి పైగా ఎమ్మెల్యేల మద్దతు ఉంది. కాంగ్రెస్ పార్టీకి సభలో మొత్తం 137 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ క్రమంలో సిద్ధరామయ్య అంగీకారం లేకుండా ముఖ్యమంత్రిని మార్చడం అనేది చాలా కష్టం.కర్ణాటక రాష్ట్ర వెనుకబడిన తరగతుల సమాఖ్య కాంగ్రెస్‌ను హెచ్చరించింది. రాష్ట్ర యూనిట్‌లో అంతర్గత కలహాల నేపథ్యంలో సిద్ధరామయ్యను సీఎం పదవి నుంచి తొలగించడానికి ఏ ప్రయత్నం చేసినా అది పార్టీపై ప్రభావం చూపుతుందని హెచ్చరించింది. మరోవైపు కర్ణాటక రాష్ట్ర వొక్కలిగ సంఘం కూడా ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్న ఉపముఖ్యమంత్రి డి.కె. శివకుమార్‌కు అన్యాయం జరిగితే.. వారు దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తారని హెచ్చరించింది.ముఖ్యమంత్రిని మార్చాలని సిద్ధరామయ్య వర్గంపై ఒత్తిడి తెస్తే వారు అధిష్ఠానానికి పేర్ల జాబితాను సమర్పిస్తారని గత కొద్ది రోజులుగా మీడియా నివేదికలలో వెల్లడైంది. ఇందులో ఓ ప్రత్యామ్నాయంగా హోంమంత్రి జి.పరమేశ్వర్ పేరు ఉండవచ్చు. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. సిద్ధరామయ్య వర్గం ఏ పరిస్థితులలోనూ డీకే శివకుమార్‌ను తమ బాస్‌గా అంగీకరించడానికి సిద్ధంగా లేదు.అయితే కొన్ని రోజులకే జేడీఎస్ పార్టీ సంకీర్ణ ప్రభుత్వం నుంచి బయటకు రావడంతో ప్రభుత్వం కుప్పకూలింది. తాజా పరిస్థితుల్లో కాం గ్రెస్‌లో అలాంటి అవకాశం లేనప్పటికీ హైకమాండ్ సీఎం మార్పుపై ఆచితూచి అడుగులు వేయాల్సిన అవసరముంది.

# విటీ లీక్స్ ట్రంప్ దిగజారుడు!



మరో మూడు నెలలు గడిస్తే ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ఐదవ సంవత్సరంలో ప్రవేశిస్తుంది. అమెరికా,దానితో చేతులు కలిపిన ఇతర నాటో దేశాలు అనుసరిస్తున్న వైఖరి వలన ఉక్రేనియన్లు ఇప్పటికే ఎన్నో ఇబ్బందులు పడ్డారు. రానున్న రోజుల్లో మరింతగా అక్కడి పరిస్థితి దిగజారటం తప్ప మెరుగయ్యే అవకాశాలు కనిపించటం లేదు. అమెరికా ముందుకు తెస్తున్న శాంతి చర్చల అజెండాను ఎవరూ అంగీకరించటం లేదు. ఎందుకంటే ట్రంప్ ఒక వ్యాపారిగా అమెరికా ప్రయోజనాలను చూస్తున్నాడు తప్ప పరిష్కారానికి పని చేయటం లేదు. ఇదిలా ఉండగా ట్రంప్ దూత స్టీవ్ విట్‌కాఫ్ అక్టోబరు 14వ తేదీన రష్యన్ ప్రతినిధులతో జరిపిన సంభాషణను లీక్ చేశారు. ట్రంప్ ఆగ్రహానికి గురైన బ్లూమ్‌బెర్గ్ దాన్ని ప్రచురించింది. ఈ ఉదంతాన్ని "విటీ" లీక్స్‌గా వర్ణిస్తున్నారు. ట్రంప్‌ను వ్యతిరేకించే వారి హస్తం దీని వెనుక ఉందని వేరే చెప్పనవసరం లేదు. ఎవరు అన్నది తేలక ట్రంప్ యంత్రాంగం కాళ్లు తొక్కుకుంటున్నది. చర్చలను వ్యతిరేకించే వారెవరో ఈ పనిచేశారు. సంభాషణ లను ఎవరో వింటున్నారు, ఎవరో బయటపెడుతున్నారు, మేమైతే కాదు అని రష్యా ప్రతినిధులు స్పష్టం చేశారు.సాధారణంగా గూఢచార సంస్థలు ఇలాంటి ఫోన్ కాల్స్‌ను వింటుం టాయి, అవసరాన్నిబట్టి సంభాషణలను లీక్ చేస్తాయి. శాంతి ప్రతిపాదనలపట్ల సుముఖంగా లేని ఉక్రెయిన్ కూడా ఈ పని చేసి ఉండవచ్చని కూడా ఊహాగానాలు సాగుతున్నాయి. గాజా ఒప్పందంగురించి ట్రంప్‌ను పొగడాలని, అలాగే ఉక్రెయిన్ నేత జెలెన్‌స్కీ అమెరికాకు శాంతి ప్రతిపాదనతో వచ్చినపుడు తమ ట్రంప్‌ను పొగడ్తలతో ముంచెత్తేట్లుగా పుతిన్‌కు నచ్చ చెప్పాలని విట్‌కాఫ్ కోరినట్లు దానిలో ఉంది. దాన్లో తప్పే ముంది ఎదుటివారిని ఉబ్బించాలంటే అదొక ఉత్తమశ్రేణి ప్రక్రియ అని ట్రంప్ కుమారుడు సమర్థించాడు. పొగడ్తల కోసం ట్రంప్ ఎంతకైనా దిగజారతాడన్నది ఈ ఉదంతం వెల్లడించింది. బయటకు వచ్చిన సంభాషణ అంశాలపై అధ్యక్ష భవనం మౌనందాల్చింది. ప్రతిపాదనలన్నీ రష్యాకు అనుకూలంగా ఉన్నాయని, విట్‌కాఫ్ నమ్మదగిన వ్యక్తికాదు, చర్చలకు అతగాడు నాయకత్వం వహించటాన్ని అంగీక రించం, రష్యాకు అమ్ముడు పోయిన ఏజెంట్, అతడిని పదవి నుంచి తొలగించా లంటూ రిపబ్లికన్ ఎంపీలు ధ్వజమెత్తారు. అసలే తమను పక్కన పెడుతున్నాడని ట్రంప్ మీద గుర్రుగా ఉన్న ఐరోపా దేశాల్లో ట్రంప్ ప్రతిపాదనలు, తీరు ఆగ్రహాన్ని కలిగించాయి. అవి రష్యాకు లొంగిపోవటం తప్ప వేరు కాదని మండిపడుతున్నాయి. ప్రస్తుతం ఐరోపా దేశాల్లో ఉన్న రష్యా ఆస్తులను స్తంభింప చేశారు.వాటిని అమ్మి ఉక్రెయిన్ పునరుద్ధరణకు ఖర్చు చేయాలన్న ప్రతిపాదన ఉంది. వాటి నుంచి వంద బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తే ఐరోపా దేశాలు మరోవంద బిలియన్ డాలర్లు సమకూర్చాలని, ఈ మొత్తం వ్యవహారాన్ని అమెరికా పర్యవేక్షించాలని, వచ్చే లాభంలో సగం అమెరికాకు చెందేట్లు ప్రతిపాదన ఉంది. రష్యా ఆస్తులను అమెరికా కొట్టేయటం, లాభపడటం తప్ప తమకు ఒరిగేదేముందంటూ ఐరోపా ధనిక దేశాలు గట్టిగా వ్యతిరేకించటంతో 28అంశాల నుంచి తొలగించారని చెబుతున్నారు. ట్రంప్ అల్లుడు జారెడ్ కుషనర్, విట్‌కాఫ్ కలసి రూపొందించిన ఈ అంశాలను 19కి కుదించారు. చర్చల గురించి అమెరికా, ఉక్రెయిన్ ఆశాభావం వెల్లడిస్తున్నప్పటికీ రష్యా వైపు నుంచి ఎలాంటి సానుకూల స్పందన లేదు.మీడియాలో వచ్చిన వార్తల ప్రకారం ప్రస్తుతం రష్యా ఆధీనంలో ఉన్న డాన్‌బాస్ ఇతర ప్రాంతాలన్నింటినీ ఉక్రెయిన్ వదులుకోవాల్సి ఉంటుంది. నాటోలో సభ్యత్వం పొందేందుకు అవకాశం లేదు. ఉక్రెయిన్ భద్రతకు అమెరికా హామీగా ఉంటుంది, అయితే అందుకయ్యే ఖర్చును ఉక్రెయిన్ భరించాలి. ఇరుగుపొరుగు దేశాల మీద రష్యా సైనిక చర్యలకు పూనుకోకూడదు. ఉక్రెయిన్ మిలిటరీపై పరిమితి విధించాలి. లక్షకంటే ఎక్కువ ఉండకూడదని రష్యా చెబుతున్నట్లు, ఆరు లక్షలని అమెరికా, కాదు ఎనిమిది లక్షలని ఉక్రెయిన్, ఐరోపా దేశాలు చెబుతున్నట్లు వార్తలు వచ్చాయి. సంప్రదింపుల నుంచి తమను మినహాయిస్తున్నట్లు భావిస్తున్న ఐరోపా ఈ3 దేశాలుగా పిలుస్తున్న బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తున్నాయి.నాటోలో చేరే స్వేచ్ఛఉక్రెయిన్‌కు ఉండాలని చెబుతున్నాయి. ఒప్పందానికి పుతిన్ సిద్ధంగా ఉన్నారా లేదా అన్నది సహజంగానే తలెత్తే ప్రశ్న.మిలిటరీ చర్యను కొనసాగించటం పుతిన్‌కూ ఇబ్బందే కనుక తమకు అనుకూలంగా ఉండే ఒప్పందాన్ని అంగీకరిస్తాడని వేరే చెప్పనవసరం లేదు. రష్యాకు అనుకూల అంశాలను పశ్చిమదేశాలు ఎలాగూ అంగీకరించవు గనుక తానెందుకు ముందుగా బయటపడాలని భావిస్తున్నట్లు కనిపిస్తున్నది. ఉక్రెయిన్ సంక్షోభంలో పూర్తిగా దిగిన రష్యాకు కొత్తగా వేసే చలేమీ లేదు. గౌరవప్రదంగా ఎలా బయట పడాలన్నదే అమెరికా, ఐరోపా ముందున్న సమస్య. వర్తమానంలో ఇలాంటి విపత్కర పరిస్థితిలో సామ్రాజ్యవాద దేశాలు ఏ అంశంలోనూ ఇరుక్కోలేదంటే అతిశయోక్తి కాదు!

# పాలస్తీనా ప్రజలకు మానవ హక్కులు ఉండవా!




29 నవంబర్ 1947 రోజు ఐరాస చేసిన పాలస్తీనా విభజనపై తీర్మానం ఆమోదించిన సందర్భానికి గుర్తుగా ప్రతి ఏట 29 నవంబర్ రోజు ప్రపంచ దేశాలు "పాలస్తీనా ప్రజల పట్ల అంతర్జాతీయ సంఘీభావ దినోత్సవం" పాటించాలని 1978లో సూచించింది. పాలస్తీనా భూభాగంపై చట్టవిరు ద్ధమైన ఆక్రమణలను ముగించాలని కోరడంతో పాటు పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా నిలవాలని కోరడం అయినది. గత ఏడు దశాబ్దాలుగా పలు ప్రయత్నాలు జరిగినప్పటికీ మధ్యప్రాచ్యంలో శాశ్వత శాంతి అస్పష్టంగానే ఉన్నదని, తక్షణ పరిష్కారం జరగాలని ప్రపంచ మానవాళి కోరుకుంటున్నది. పాలస్తీనియన్ల హక్కుల కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. ఇజ్రాయిల్ దాడులతో గాజాలో నేడు మానవతా సంక్షోభం ఏర్పడింది. 1947లో పాలస్తీనాను యూదు, అరబ్ దేశాలుగా విభజించాలనా ఐరాస ప్రతిపాదించింది. పాలస్తీనా స్వయం నిర్ణయాధికారం, హక్కుల పరిరక్షణ, న్యాయం, గౌరవం కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. 07 అక్టోబర్ 2023 రోజు హమాస్ దాడులతో ప్రారంభమైన ఇజ్రాయిల్ – పాలస్తీనా యుద్ధం నేడు తీవ్ర రూపం దాల్చి గాజును నేల మట్టం చేయడం, ప్రజలు దీనంగా ప్రాణాలను అరచేతుల్లా పెట్టుకొని వలసలు వెళ్లడం జరుగుతోంది. ఈ యుద్ధంలో దాదాపు 80 శాతం పాలస్తీనియన్ పౌరులు (మహిళలు, పిల్లలతో సహా) మరణించి ఉంటారని అంచనా వేస్తున్నారు. గత 25 మాసాలుగాజరుగుతున్న దాడులతో 72,500లకు పైగా (70,525 పాలస్తీనా పౌరులు, 2,109 ఇజ్రాయిల్ పౌరులు) ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరిగినట్లు స్పష్టం అవుతోంది. చనిపోయిన అభాగ్యుల్లో దాదాపు 33 శాతం మంది 18 ఏండ్ల లోపు వారే ఉండడం విచారకరం. దీనికి తోడుగా దాదాపు 2.3 మిలియన్ల వలసలు కూడా జరిగినట్లు తెలుస్తున్నది. వలసదారుల ఆకలి కేకలు వినే నాధుడే కరువైన దుస్థితి ఏర్పడింది. ఇజ్రాయిలీ బాంబు దాడులకు గాజా గజగజ వణుకుతోంది. శాశ్వత యుద్ధ విరమణ చర్యలు ముందుకు సాగడం లేదు. 2025 తొలి రోజుల్లో 32,000 మంది పాలస్తీనా ప్రజలను ఇజ్రాయిల్ వెస్ట్ బ్యాంక్ ప్రాంతంలో ఇంట్లోంచి గెంటేసి తిరిగి రాకుండా అడ్డుకట్ట వేయడం ప్రపంచం చూస్తూ నివ్వెరపోయిందే కాని ఏ సంస్థ లేదా దేశం కూడా అడ్డుపడలేదు. ఇజ్రాయిలీ ప్రధాని నేతన్యాహూ దాహానికి సమాధానం లేదు. ఇజ్రాయిలీ బాంబులకు విశ్రాంతి లేదు. పాలస్తీనా ప్రజలకు కంటి మీద కునుకు లేదు. గాజాలో నేల మట్టం కాని భవనాలు లేవు. వలసదారులకు ఆకలి తీర్చే హస్తాలు లేవు. మానవ హక్కుల పరిరక్షణ చర్యలు అసలే లేవు. ఇజ్రాయిల్ రక్త దాహం తీరడం లేదు. ప్రాణాలంటే లెక్కల లేదు. మానవత్వం మరణించింది. రాక్షస దాడులు ఆగడం లేదు. పాలస్తీనా నామరూపాలు లేకుండా పోయింది. శరనార్థులకు చేయూత నిచ్చెన చేతులను సహితం తెగకోసే దారుణాలు జరుగుతున్నాయి. ప్రాణాలున్న పాలస్తీనా ప్రజలు పలుచబడ్డారు. శవాల కుప్పలను చూసిన నాధుడే లేడు. ట్రంప్ మధ్యవర్తిత్వ మాటలకు అర్థాలు వేరుగా కనిపిస్తున్నాయి. కాల్పుల విరమణ వాగ్దానాలు క్షణాల్లో ఆవిరవుతున్నది. ప్రపంచ మానవాళి సంఘీభావంతో పాలస్తీనాకు ఒరిగిందేమీ లేదు. సానుభూతి వరదలు ఏరులై పారినా, పాలస్తీనా ప్రజలకు గుక్కెడు నీళ్లు కూడా అందడం లేదు. నేడు మానవాళి సంఘీభావ శక్తి ఇజ్రాయిల్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి. ఐరాస తన సత్తా చాటాలి. శాశ్వత శాంతి స్థాపనకు ఐరాసతో పాటు అగ్ర రాజ్యాలు కూడా నడుం బిగించాలని కోరుకుందాం.

# రసాయన ఆయుధాలు జీవ వైవిధ్య వినాశనాలు

మొదటి ప్రపంచ యుద్ధంలో విచక్షణారహితంగా వినియోగిం చిన రసాయన ఆయుధాల విధ్వంసం కారణంగా లక్షకు పైగా మరణాలు, మిలియన్ల ప్రజలు గాయపడడం జరిగింది. ఇలాంటి రసాయన ఆయుధాల వినియోగాన్ని పలు దేశాలు వ్యతిరేకించడంతో రెండవ ప్రపంచ యుద్ధంలో అతి పెద్ద ముప్పు తప్పినట్లు అయ్యింది. రసాయన ఆయుధాలు వ్యక్తులను, జీవులను గుర్తించవు. అన్ని జీవజాతులపై రసాయన ఆయుధాల దుష్ప్రభావం పడడం, వాతావరణ కాలుష్యం ఎక్కువ కాలం ప్రభావితం కావడం జరుగుతుంది. 1993లో జరిగిన రసాయన ఆయుధాల సదస్సు జరగడంతో 1997లో ఒక అంగీకారానికి రావడం, మానవాళి మనుగడ కోసం ఏక పక్షంగా రసాయన ఆయుధాల ఉపయోగాన్ని వ్యతిరేకించడం జరిగింది. నాటి నుంచి నేటి వరకు రసాయన ఆయుధాల వాడకాన్ని తగ్గించడం లేదా నిషేధించడం జరగడంతో ప్రస్తుత సంక్షోభాల్లో అపార ప్రాణనష్టం తప్పినట్లు అయ్యింది. రసాయన యుద్ధ బాధితుల జ్ఞాపకార్థ దినం :

రసాయన ఆయుధాల వాడకంతో జరిగిన ప్రాణనష్టంతో పాటు జీవకోటి, పర్యావరణంపై దుష్ప్రభావం జరగడాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతి ఏట 29 నవంబర్ రోజు "రసాయన ఆయుధ బాధితుల (లేదా మరణించిన వారి) జ్ఞాపకార్థ దినం (డే ఆఫ్ రిమంబ్రెన్స్ ఫర్ ఆల్ ది విక్టిమ్స్ ఆఫ్ కెమికల్ వార్‌ఫేర్)" పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచ శాంతి, భద్రత, అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు రసాయన ఆయుధాల వినియోగాన్ని నిషేధించడం, వాటి పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. రసాయన ఆయుధాల దుష్ప్రభావాలను గమనించిన ఐరాస కూడా ఈ దినోత్సవాన్ని గుర్తించడం జరిగింది. రసాయన ఆయుధాల వర్గీకరణ: జీవ వ్యవస్థ పై రసాయన ఆయుధాల ప్రభావాన్ని ఆధారంగా చేసుకొని నర్వ్ ఏజెంట్లు, బ్లిస్టర్ ఏజెంట్లు, ఛోకింగ్ ఏజెంట్లు, బ్లడ్ ఏజెంట్లు లాంటివి ఉన్నాయి. అతి ముఖ్యమైన రసాయన ఆయుధాల్లో సరీన్, సోమన్, తబున్, మస్టర్డ్ గ్యాస్, లివిసైట్, నైట్రోజన్ మస్టర్డ్, ఫాస్‌జీన్, క్లోరిన్, హైడ్రోజన్ సైనైడ్, సయనోజెన్ క్లోరైడ్, అడమ్‌సైడ్ లాంటి అనేక రసాయనాలు వస్తాయి. విచక్షణాజ్ఞానం లేని రసాయన ఆయుధాలు మానవాళి సమూల వినాశనానికి హేతువులుగా మారుతున్న తరుణంలో వాటి వినియోగాన్ని నిషేధించడంతో పాటు పక్కాగా అమలు చేయడం మన కనీస కర్తవ్యం అని తెలుసుకుందాం. సంక్షోభాలకు చోటులేని ప్రపంచాన్ని నిర్మించడంతో పాటు పలు సంక్షోభాల్లో రసాయన ఆయుధాలను వాడటం నేరమని నియమాలు పెడదాం.

# చాగలమర్రిలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి అంబులం పూజ






( పడి పూజ ) .....

**చాగలమర్రి , నవంబర్ 30( ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లాలో రెండవ శబరిమలైగా పేరు గాంచిన చాగలమర్రి పట్టణములో శ్రీ అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యములో ఆదివారం పడి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఏకశిల పదునెట్టాంబడి శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయములో ఆలయ ప్రధాన పూజారి పవన్ కుమార్ ఆధ్వర్యములో ఉదయం గణపతి పూజ , పుణ్యహావాచకం , సత్తెనపల్లి వాస్తవ్యులు దీక్షితులు శర్మ ఆధ్వర్యములో బలిహరణ గణపతి హెూమం , క్షీరాభిషేకం ( 108 కలశములతో అయ్యప్ప స్వామికి అభిషేకం చేశారు ). తొమ్మండ్రు గురు సాయి శ్రీయాన్ష్ కలశం పట్టుకొని మేళతాళాలతో అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహించారు.కూరపాటి జగదీష్ అయ్యప్ప స్వామి విగ్రహం దేవాలయం చుట్టూ మేళతాళాలతో తిప్పి అయ్యప్ప స్వామికి పూజలు జరిపించారు.పూజలో అయ్యప్ప స్వాములు గురు స్వాములతో చిందులు వేస్తూ వైభవంగా అయ్యప్ప భజనలు పాడారు.పూజలో భాగంగా మహా మంగళహారతి భక్తులకు ఇచ్చి తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు.గురు స్వాములు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష ధరించి ఎవరైనా శబరిమలై వెళ్లలేని వాళ్ళు వారి సౌకర్యర్థం చాగలమర్రి అయ్యప్ప స్వామి సన్నిధిలో విరమించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమాజం అధ్యక్షుడు సుంకు జనార్ధన్ రావు , ప్రధాన కార్యదర్శి మదళ్ళపల్లె లక్ష్మీనారా యణ , కమిటీ సభ్యులు , గురు స్వాములు జయదేవ రెడ్డి , రాయుడు స్వామి , వందవాసి నాగేశ్వర రావు , వందవాసి మహేష్ , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబరు 5న మెగా పీటీఎం




**కుక్కునూరు,ప్రజా జ్యోతి, నవంబర్ 30 :** మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాన్ని డిసెంబరు 5న నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుందని మండల విద్యాశాఖ అధికారి కృష్ణ ప్రసాద్ తెలిపారు.దీనిలో భాగంగా కుక్కునూరు మండలంలో అన్ని యాజమాన్య పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశానికి కూడా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.గతేడాది మొదటిసారి మెగా పీటీఎం జరిగింది.ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో రెండో మెగా పీటీఎం నిర్వహించగా, ఇప్పుడు మూడో పీటీఎం జరగనుందని తెలిపారు. రాష్ట్రంలోని జూనియర్ కాలేజీలతో పాటు సుమారు 45 వేల ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో మెగా పీటీఎం జరుగనుందని,మెగా పీటీఎం నిర్వహణపై పాఠశాల విద్యాశాఖ షెడ్యూలు జారీ చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని తరగతుల విద్యార్థులకు హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తారని,వాటిని తల్లిదండ్రులకు క్లాస్ టీచర్ చూపించి వ్యక్తిగతంగా వారితో మాట్లాడతారని అన్నారు. తద్వారా పిల్లలు చదువు పై తల్లిదండ్రులకు కూడా అవగాహన వస్తుందని అన్నారు.ఈసారి కూడా మెగా పీటీఎంలో దాతలు,పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేస్తున్నామని మండల విద్యాశాఖాధికారి యం.కృష్ణ ప్రసాద్ తెలియచేశారు.

## బాపట్ల జిల్లా పోలీస్ అప్రమత్తం దిత్వా తుఫాన్‌పై ముందస్తు చర్యలు




**బాపట్ల నవంబర్ 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** దిత్వా తుఫాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా పోలీస్ వ్యవస్థను పూర్తిగా అప్రమత్తం చేసినట్లు జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. ఆదివారం ఉదయం పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తుఫాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా అన్ని స్టేషన్లు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అద్దంకి, రేపల్లె, నిజాంపట్నం, చిన్నగంజాం, నగరం మండలాల్లో ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో లో-లెవెల్ కల్వర్టులు, బలహీనమైన కరకట్టలు, వాగులుకాల్వలపై నిఘా పెంచాలని సూచించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా, యాత్రికులు బీచ్‌లకు వెళ్లకుండా నిషేధం విధించామని ఎస్పీ తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలిపోవాలని సూచించారు.జిల్లా పోలీస్ కార్యాలయం, చీరాల, రేపల్లె సబ్ డివిజన్లలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. రెస్క్యూ టీములు, క్యూఆర్టీ బృందాలు, జెసిబిలు, కటర్లు, రైన్ కోట్లు, తాళ్లు ప్రతి పోలీస్ స్టేషన్‌లో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అత్యవసర నంబర్లు: 112 (ఎమర్జెన్సీ)జిల్లా కంట్రోల్ రూమ్: 83338 13228సిసిఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్: 8978777821ఇన్స్పెక్టర్ రాంబాబు: 8978777261 చీరాల సబ్ డివిజన్: 9885380674 రేపల్లె సబ్ డివిజన్: 9063536377

## రేకుల షెడ్డులో నిర్వహిస్తున్న ప్రైవేట్ ఎస్ వి రాజమాత ఐటిఐ గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ ధర్నా




**గుంతకల్లు (ప్రజా జ్యోతి) నవంబర్ 30:** పట్టణంలో అల్లూరు రోడ్డులో ప్రశాంత్ నగర్ వెళ్లే దారిలో ప్రైవేట్ ఎస్వీ రాజమాత ఐటిఐ కళాశాల రేకుల షెడ్డు లో నిర్వహిస్తున్నారని, ఈ రేకుల షెడ్డు బందుల దొడ్లలాగా ఉంది. విద్యార్థులకు ఏ విధంగా ప్రాక్టికల్స్ నేర్పిస్తారు. అసలు ఇది కాలేజీనా ఈ ఐటిఐ ని అధికారులు వెంటనే పరిశీలించి గుర్తింపును రద్దు చేయాలని,ఇలాంటి కాలేజీనీ నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చడం జరిగింది. ఎస్ఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులకు రేకుల షెడ్లలో నిర్వహించినటువంటి ఎస్వి రాజమాత ఐటిఐ గుర్తింపును రద్దు చేయాలని, లేని పక్షంలో ఐటిఐ కళాశాల నిర్వహిస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని తెలిపారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చిన్న, సంజు, జయరాజ్, జాక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధి కి కొత్తూరు మల్లికార్జున దంపతులు విరాళం



**గుంతకల్లు (ప్రజా జ్యోతి) నవంబర్ 30:** గుత్తి పట్టణ వాస్తవ్యులు కొత్తూరు మల్లికార్జున శెట్టి, కె.సులోచన దంపతులు శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి రూ 1,11,111/- ( ఒక్క లక్ష 11 వేల నూట పదకొండు రూపాయలు ) చెక్కు విరాళాన్ని ఆలయ ఈవో మేడేపల్లి విజయరాజు కు అందజేశారు.

## సిపిఐ జిల్లాస్థాయి వర్క్ షాప్ జయప్రదం చేయండి

- గాలి చంద్ర

**నవంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల వేడుకల్లో భాగంగా కడప జిల్లా స్థాయి వర్క్ షాప్ ను ప్రొద్దుటూరు నందు డిసెంబర్ 11 12 13 తారీఖులలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర నేడు స్థానిక పెన్నా నగర్ నందలి సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా గాలి చంద్ర మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ నాడు భారతదేశానికి స్వాతంత్రపు కోసం ఏర్పడినటువంటి పార్టీ అని అన్నారు. నేటి భావి భారతానికి సిపిఐ పోరాటాలే దిక్సూచి అందిస్తుందన్నారు. నాడు దేశ స్వాతంత్రం కోసం భూమి పై ప్రతి ఒక్కరికి హక్కులకై సాగు భూమి పంపిణీ, రాజభరణాల రద్దు కోసం అసమానతలు రూపుమాపడం కోసం పోరాటాలను నిర్వహించి జైలుకు సైతం వెళ్లిందన్నారు. ఎంతోమంది త్యాగదనుల పోరాటాల ఫలితంగానే నేడు అనుభవిస్తున్నటువంటి ఫలాలని వారన్నారు నేడు మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్తూ భావిభారత దేశానికి పెను ప్రమాదాలను తెచ్చిపెడుతోందని అలాగే మతత్వ శక్తులు పెట్రేగిపోతున్నటువంటి వీటిని అడ్డుకోవడానికి భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రత్యేకించి రాష్ట్రంలో అన్ని జిల్లాలలో భవిష్యత్తు పోరాటాలకు నాంది పలుకుతూ జిల్లా స్థాయి వర్క్ షాప్ లను నిర్వహించుకుంటున్నామని అనంతరం జనవరి 18న శతాబ్ది ముగింపు సభలు ఖమ్మంలో ఐదు లక్షల మందితో జరుపుతామని వారు తెలిపారు ఈ ఉత్సవాలకు దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు మరియు విదేశీ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు హాజరవుతారని వారన్నారు. ప్రొద్దుటూరులో జరుగు జిల్లా స్థాయి వర్క్ షాప్ కు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ రాష్ట్ర నూతన కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య కడప జిల్లా ఇన్చార్జ్ హరినాధ రెడ్డిలు హాజరుకానున్నారని వారు తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి రామయ్య పట్టణ కార్యదర్శి పి సుబ్బరాయుడు సమితి సభ్యులు శివారెడ్డి వై హరి మచ్చ శ్రీను సోముల శ్రీనివాసులు రెడ్డి అనిమల్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1 న జిల్లా పోలీస్ కార్యాలయంలోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

- జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్.




**నవంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** డిసెంబర్ 1 న సోమవారం జిల్లాలో అధిక వర్షపాతం కురిసే అవకాశం ఉన్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించవలసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గుర్తించి వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రమునకు ఫిర్యాదుల పరిష్కారానికి రావద్దని వారు ప్రకటనలో సూచించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు మీకోసం.ఏపీ.జిఓవి.ఇన్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా ఎస్.పి విజ్ఞప్తి చేశారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఆధ్వర్యంలో లక్ష సంతకాల సేకరణ





**నవంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** రాష్ట్రంలోని 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసే ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రజలతో కలిసి లక్ష సంతకాలు సేకరించి ప్రజాభిప్రాయాన్ని గవర్నర్‌కు తెలియజేస్తాం అని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో భారీ స్థాయిలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తూ "మెడికల్ కాలేజ్ ప్రొద్దుటూరులో కొనసాగాలి ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలి అని తమ అభిప్రాయాలను సంతకాల రూపంలో వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తమకు 50 నుంచి 60 వేల సంతకాల లక్ష్యాన్ని అప్పగించినా, ప్రజల స్పందన నేపథ్యంలో లక్ష సంతకాలు సేకరించడం జరిగిందని అన్నారు.మున్సిపల్ 41 వార్డులు, 30 గ్రామపంచాయతీలు, ప్రతి గ్రామానికి చెందిన వారు పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల ఉద్యమానికి ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి సమగ్ర సహకారం అందిస్తామని పేర్కొన్నారు. త్వరలోనే ఈ సంతకాలను జిల్లా కేంద్రానికి పంపనున్నట్లు వెల్లడించారు.చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న విధానాల వల్ల విద్య, వైద్యం ఖరీదు పెరిగే ప్రమాదం ఉందని విమర్శిస్తూ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ప్రజా సంక్షేమ పథకాలను గుర్తుంచుకోవాలని ప్రజలను కోరారు. ప్రజల స్పందనతో ఉత్తేజితమైన వైఎస్సార్ కాంగ్రెస్ శ్రేణులు మరిన్ని సంతకాలు సేకరించి మెడికల్ కాలేజీలను ప్రజలకే అందుబాటులో ఉంచేలా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## బిగ్ బాస్ కేఫ్ ను ప్రారంభించిన టౌన్ సిఐ యుగంధర్



**ఆళ్లగడ్డ నవంబర్ 30 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ టౌన్ లోని సి ఎస్ ఐ చర్చికి దగ్గరలో బెంగుళూరు అయ్యంగారు బేకరీ ఎదురుగా బిగ్ బాస్ కేఫ్ ను ఆళ్లగడ్డ పట్టణ సి ఐ యుగంధర్ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత స్వశక్తితో వాణిజ్య రంగంలో ఎదగాలని ప్రభుత్వంపై ఆధారపడకుండా ఆర్థికంగా ఎదగాలని, యువత మారక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా సమాజంలో ఉత్తమమైన ఉపాధిని ఎంపిక చేసుకొని జీవితంలో ఎదగాలని సూచిస్తూ సందేశాన్నిస్తూ ఆ బాటలో నడుస్తున్న డి ఈశ్వర్, బబ్లు, టి ఇమ్రాన్ భాష ను అభినందించారు. కౌన్సిలర్ హుస్సేన్ భాష మాట్లాడుతూ నిర్వాహకులైన యువకుల కృషిని పట్టుదలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అపుస్మ అధ్యక్షుడు అమీర్ భాష, కరస్పాండెంట్స్ సి శ్రీనాథ్ రెడ్డి, ప్రజ్ఞ నరసింహారెడ్డి, రాజా, శివ, ఓబన్న, శివరాం రెడ్డి మరియు జె షాప్ అధ్యక్షులు హుస్సేన్ భాష పాల్గొన్నారు.

## అహెూబిలంలో వైభవంగా 45వ పీఠాధిపతి శతజయంతి వేడుకలు



**ఆళ్లగడ్డ నవంబర్ 30 ప్రజా జ్యోతి న్యూస్** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహెూబిలంలో ఆదివారం అహెూబిల మఠం 45 వ పీఠాధిపతి శ్రీవన్ శఠగోప శ్రీ నారాయణ యతీంద్ర మహాదేశికన్ స్వామి వారి శతజయంతి తిరు నక్షత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాల్ స్వామి ఆధ్వర్యంలో ఉత్సవమూర్తి శ్రీ ప్రహ్లాదవరద స్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు, శ్రీ జీయర్ స్వామి వారి విగ్రహానికి తిరుమంజనం, విశేష పూజలను నిర్వహించారు. 45 వ పీఠాధిపతి హయాంలో దేవస్థానం ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన తెలిపారు.

## తుఫాన్ అప్రమత్తం నల్లమడ డ్రైన్ పరిశీలించిన అధికారులు

నీటి పారుదల పరిశీలించిన ఆర్డీవో, డి.ఎస్.పి, తాసిల్దార్



**బాపట్ల నవంబర్ 30 ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి** దిత్వా తుఫాన్ ప్రభావంతో బాపట్ల జిల్లాలో జాగ్రత్తలు కట్టుదిట్టం చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ వాసుదేవ ఐఏఎస్ ఆదేశాలను సరించి ఆదివారం ఆర్డీవో గ్లోరియా, డీఎస్పీ రామాంజనేయులు, తహసీల్దార్ షలిమా, మండల సర్వేయర్ లక్ష్మీనారాయణ అప్పికట్ల పాయింట్ వద్ద నల్లమడ డ్రైన్‌ను పరిశీలించారు.ముఖ్య, మధ్య, చిన్నతరహా ఇరిగేషన్ కాలువల్లో నీటి పారుదల సజావుగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తితే ఇరిగేషన్, డ్రైనేజ్ శాఖలు తక్షణమే స్పందించాలని ఆర్డీవో గ్లోరియా సూచించారు. తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురిసే సూచనలు ఉండటంతో ప్రతీ మండలంలో కంట్రోల్ రూములు సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు. అప్పికట్ల ప్రాంతంలో నీటి మట్టం పెరుగుదలపై ప్రత్యేక నిగ్రహం పెట్టాలని సూచనలు ఇచ్చారు. గ్రామాలలోని తక్కువ ఎత్తు ప్రాంతాల్లో నివసించే కుటుంబాలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు పుకార్లు నమ్మకుండా అధికారిక సమాచారాన్నే నమ్మాలని డి.ఎస్.పి రామాంజనేయులు విజ్ఞప్తి చేశారు.

# అంగరంగ వైభవంగా జరిగిన అయ్యప్ప స్వామి లక్షార్చన మహోత్సవం





**నవంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** స్థానిక పెన్నానది తీరంలో వున్న శ్రీ అయ్యప్ప స్వామిఆలయంలో ఆదివారం అయ్యప్పస్వామి లక్షార్చన మహోత్మహోత్స అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా అయ్యప్పస్వామి మూలవిరాట్‌కు భష్మాభిషేకం, గంధం, పన్నీరు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి శోభాయమానంగా అలంకరించారు. పదునెట్టంబడిపై పూజా కలశాన్ని ఊరేగించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక సెట్టింగ్ వేసి అయ్యప్పస్వామి, గణపతి, లక్ష్మీదేవి, సుబ్రహ్మణ్య స్వామి వారి మూర్తులను ఏర్పాటు చేశారు. లోక కల్యాణార్థం గణపతి, నవగ్రహ, రుద్ర, అయ్యప్ప హోమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. దాదాపు 15 వందల మందికి పైగా అయ్యప్ప స్వామి దీక్షధారులు లక్షార్చన మహోత్సవంలో పాల్గొని పసుపు, కుంకుమ, పూలు, భస్మం, పూజా ద్రవ్యాలతో లక్షసార్లు స్వామివారిని మనసారా అర్చించి శరణు వేడుకున్నారు. లక్షార్చన సందర్భంగా దాదాపు 30 వేల మందికి పైగా భక్తులకు స్వామి అయ్యప్ప సేవా సంఘం వారు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు స్వామి అయ్యప్ప సేవాసంఘం ప్రతినిధులు, దీక్షదారులు, పోలీసులు, ఆర్సీపీఈ విద్యార్థులు, వలంటీర్లు సేవలందించారు. అలాగే మరకతలింగానికి, ద్వాదశ జ్యోతిర్లింగాలకు, అష్టాదశ శక్తిపీఠాలకు, నవరత్నలింగానికి. జలలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి సేవా సంఘం అధ్యక్షులు కొవ్వూరు రమేష్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

## దిత్వా తుపానుపై జిల్లా సంసిద్ధం

మంత్రి పార్థసారథి సమీక్ష, అధికారులు అలర్ట్



**బాపట్ల నవంబర్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** దిత్వా తుపాను సందర్భంగా జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయి సిద్ధంగా ఉండాలని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో అన్ని శాఖల అధికారులతో ఆయన నిర్వహించిన సమీక్షా సమావేశంలో వర్షాలు, గాలివానలు, తీరప్రాంత భద్రతపై విపులంగా చర్చించారు. అద్దంకి, చిన్నగంజాం మండలాలకు హైఅలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో అక్కడి పరిస్థితులను నిశితంగా పర్యవేక్షించాలన్నారు. ప్రాణ నష్టం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ మాట్లాడుతూ, కమాండ్ కంట్రోల్ రూమ్ 24 గంటలు పనిచేస్తోందని, మత్స్యకారుల బోట్లు అన్ని సురక్షితంగా తీరానికి చేరేయని తెలిపారు. వరి కోత నిలిపివేయాలని రైతులకు ముందుగానే సమాచారం ఇచ్చామని, 150 గోదాములు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. భారీ వర్షాలకు ప్రమాదం ఉన్న చెరువులు, కాల్వలు, రహదారి ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. పోలీసు విభాగం సిద్ధతపై ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ రావు మాట్లాడుతూ, ప్రభావిత మండలాల్లో ఫోర్స్‌ను మోహరించి, వైర్లెస్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. వరద నీరు పొంగే ప్రాంతాల్లో ప్రజలు వెళ్లకుండా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ధాన్యం కొనుగోలు అంశంపై సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట మాట్లాడుతూ, జిల్లాలో 167 కేంద్రాలు పనిచేస్తున్నాయని, ఇప్పటికే 2,900 మెట్రిక్ టన్నులకు పైగా సేకరణ జరిగినట్లు తెలిపారు. 3 వేల టార్పాలిన్ పట్టలు, 1.50 లక్షల గోనె సంచులు రైతు సేవా కేంద్రాలకు అందజేశామని వివరించారు. డి.ఆర్.ఓ గంగాధర్ గౌడ్ సహా పలువురు అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## గురజాడ బాటలో పయనిద్దాం






**డోన్ ప్రజాజ్యోతి న్యూస్** జనవిజ్ఞానవేదిక డోన్ డివిజన్ ఆధ్వర్యంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అబ్దుల్ లతీఫ్ అధ్యక్షతన గురజాడ వర్ధంతి కార్యక్రమము స్థానిక కొత్తపేట ఉన్నత పాఠశాల ఆవరణం నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. మాణిక్యం శెట్టి, ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, అన్వర్ బాష, యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ గురజాడ చూపించిన బాటలో పయనించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రజల భాషకు పట్టం కట్టిన గురజాడ అభినందనీయుడన్నారు. వాడుక భాషకు జవసత్వాలు కూడ గట్టిన కవి బ్రహ్మ అని కొనియాడారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకత్వం గురజాడ స్మృతి చిహ్నాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని, గురజాడ స్మారక భవనాన్ని అభివృద్ధి చేసి, పరిరక్షించాలని, గురజాడ జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని, గురజాడ దేశభక్తి గేయాన్ని విద్యాసంస్థలలో ప్రార్థన గీతంగా ప్రవేశపెట్టాలని, ఆయన పేరుతో సాంస్కృతిక విశ్వవిద్యాలయాన్ని విజయనగరంలో ఏర్పాటు చేయాలని అన్నారు. గురజాడ స్ఫూర్తితో పనిచేయడమే ఆయనకు మనం ఇచ్చే గొప్ప నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైనా బి. సర్వజ్ఞ మూర్తి, సంజీవరాయుడులను జనవిజ్ఞాన వేదిక డోన్ డివిజన్ జనవిజ్ఞాన వేదిక ఘనంగా సత్కరించి మెమొంటోళ్లను అందజేసింది. ఈ కార్యక్రమంలో యూ టీ ఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు బీ వై సుబ్బరాయుడు, ఎన్ ఎస్ బాబు, యూటీఎఫ్ మండల అధ్యక్షులు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి, లక్మీనాయక్, రఘునాథ్, సి ఐ టీయు నాయకులు శివరాం, నాగ మద్దయ్య, రామాంజనేయులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ పరిరక్షణ మన బాధ్యత - అవగాహన సదస్సు




**నవంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు లో మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో స్థానిక జిన్నా రోడ్డు లోని ఎంపీజే ఆఫీస్ నందు భారత రాజ్యాంగ పరిరక్షణ – మన బాధ్యత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం పాల్గొన్నారు. రాయలసీమ ఇన్చార్జి అయూబ్ ఖాన్, జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి వారు మాట్లాడుతూ రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కులు,ప్రాథమిక విధులు, ఆదేశక సూత్రాలు సమానత్వపు, స్వేచ్ఛ స్వాతంత్ర్యపు, దోపిడిని నివారించే, మత స్వాతంత్ర్యపు, విద్యా సాంస్కృతిక, రాజ్యాంగ పరిరక్షణ హక్కులు గురించి వివరించారు ,ప్రభుత్వాలు చట్టసభలలో ఏ విధంగా ఉండాలి న్యాయమూర్తులు, రాష్ట్రపతి, గవర్నర్, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, రాజ్యాంగానికి లోబడి ఉండాలి అన్నారు. చివర్లో సభలో అందరితోనూ రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష, ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్,కార్యదర్శి రఫీ, కోశాధికారి ఇస్మాయిల్, సభ్యులు ముక్తార్,ఫర్హాన్,రవి, పూల్లారెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యావహారిక భాషా మహోన్నత శక్తిని దేశానికి చూపిన ఆధునిక యుగకర్త గురజాడ



**నవంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఈరోజు ఉదయం గురజాడ అప్పారావు గారి 109వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు వరుణ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి చిత్రపటానికి కుసుమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ హేతువాది అయిన గురజాడ అప్పారావు గారు తన రచనల ద్వారా సంఘసంస్కరణకు పూనుకున్నారు. ముఖ్యంగా కన్యాశుల్కం నాటకం, తానే కూర్చుకున్న ముత్యాల సరాలు ఛందస్సులో రాసిన కన్యక, లవణరాజు కల, పూర్ణమ్మ, దేశభక్తి గేయ రచన, దిద్దుబాటు కథానిక ప్రజలను ఎంతో ఆలోచింపజేశాయి. నీలగిరి పాటల ద్వారా గురజాడ ప్రకృతి ప్రేమికుడని కూడా తెలుస్తున్నది. కొత్త పాతల మేలు కలయికతో గురజాడ నవ్య సాహిత్యానికి బాటలు వేశారని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాయలసీమ వ్యాయామ శిక్షణ కళాశాల అధ్యాపకులు పంచగల మధుసూదన్ బాబు, ఉపాధ్యాయ నాయకులు సుబ్బారెడ్డి, ఆంజనేయులు, షేక్షావల్లి, కేరోజి, డాక్టర్ అబ్దుల్ కలాం భవన నిర్మాణం కార్మిక సంఘం కార్యదర్శి పద్మా వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సత్యప్రభ కృషితో కత్తిపూడి-శంఖవరం రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు

– వెన్నా శివ,పర్వత సురేష్



**కాకినాడ జిల్లా నవంబర్ 30( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం,శంఖవరం మండలంలో కత్తిపూడి నుండి శంఖవరం వరకు రూ.98 లక్షల రూపాయల వ్యయంతో ఆర్ అండ్ బి రోడ్డుకి మరమ్మత్తులు,సింగిల్ లేయర్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాకు రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,సీనియర్ నాయకులు పర్వత సురేష్ కృతజ్ఞతలు తెలియచేశారు. శంఖవరంలో పర్వత సురేష్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ రోడ్డులో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు దృష్ట్యా రోడ్డు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయించి వెంటనే నిర్మాణపు పనులు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే సత్యప్రభ రాజా ఆదేశించడం ఆమె సుపరిపాలనకు నిదర్శనమన్నారు. ఎన్నో ఏళ్లుగా అధ్వానంగా ఉన్న ఈ రోడ్డు నిర్మాణానికి విశేష కృషి చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజాకు రుణపడి ఉంటామని సీనియర్ నాయకులు బద్ది రామారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్, మండల పార్టీ అధ్యక్షుడు ఈగల దేవుళ్ళు,కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి అన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామికి నృత్య పుష్పాంజలి ఘటించిన కళాకారుని హారిక




**గుంతకల్లు (ప్రజా జ్యోతి) నవంబర్ 30:** పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో, శ్రీ వాగ్దేవి వాగ్య సంగీత కళా నృత్య సాంస్కృతి సంస్థ వారి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామికి వారికి నృత్య పుష్పాంజలి ఘటించిన నాట్య కారుని బి.హారిక, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నృత్య కళామందిరంలో భక్తి పాటలకు దేవుళ్ళ సైతం భూమికి దిగివచ్చేంతగా క్లాసికల్ నృత్యం చేసింది. ఈ విద్యార్థి చేసిన నృత్యానికి తిలకించిన వారందరూ దాసోహం అయిపోయారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా వచ్చేసినా ఎం. భాస్కర్ రంగయ్య,నారాయణస్వామి, సుధాకర్ గుప్తా,రమేష్ రెడ్డి, జనార్దన్ స్వామి, కళాకారుని ప్రత్యేకంగా అభినందించి, నంది అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా హారిక తల్లిదండ్రులు మాట్లాడుతూ స్వామివారి సన్నిధిలో ప్రతి సంవత్సరం నృత్యం చేసేందు కు అవకాశం వస్తున్నందుకు సాక్షాత్తు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి మాకు అవకాశం ఇస్తున్నట్లు భావిస్తున్నాను, మా పాపను ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్ నాగేంద్ర యాదవ్, మరియు దేవస్థానం వారు భక్తులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.


## దిత్వా తుఫాను నేపథ్యంలో కడప జిల్లా లో అన్ని విద్యాసంస్థలకు సెలవు

= జిల్లా కలెక్టర్

**నవంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** డిసెంబర్ 1వ తేదీన జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వ సెలవు ప్రకటించిన కడప జిల్లా కలెక్టర్. దిత్వా తుఫాను నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు అలాగే అంగన్వాడీ కేంద్రాలకు డిసెంబర్ 1వ తేదీన (సోమవారం) సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## నదీ తీర ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి

– ఖాజీపేట సీఐ వంశీధర్




**నవంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఖాజీపేట మండలం లోని పెన్నా, కుందూ నదీ తీర ప్రాంత ప్రజలు తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సీఐ వంశీధర్ హెచ్చరిక చేశారు. చెరువులు, వాగులు, వంకల వద్దకు ఎవరూ వెళ్లొద్దని సూచించారు. రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు ఏదైనా అవసరం అయితే పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

## అనాథ వృద్ధునికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ అంత్యక్రియలు



**నవంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు రాయప్ప అనే వృద్ధుడు మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరూ ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యుఐ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఆదివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, గంగాధర్, కృపా అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధి హక్కుల కోసం ఉద్యమించండి..

ఎన్ లెనిన్ బాబు




**కర్నూలు ప్రతినిధి నవంబర్ 30 ( ప్రజాజ్యోతి న్యూస్ )**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ ఉపాధి అవకా శాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని ఏఐవైఎఫ్ గా ఉపాధి హక్కు కోసం ఉద్యమించాలని ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి నక్కీ లెనిన్ బాబు పిలుపునిచ్చారు ఆదివారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ప్రచురితమైన యువజన మాస పత్రికను రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా లెనిన్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా మతం పేరుతో రాజకీయాలు చేస్తూ కాలం గడుపుతుందని స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్నడు లేని విధంగా బిజెపి ప్రభుత్వ హాయంలో నిరుద్యోగం పెరిగిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులకి నోటిఫికేషన్ ఇవ్వకపోగా ఉపాధి కల్పిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను సైతం అంబానీ ఆదానీలకు కట్టబెడుతూ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని కావున కేంద్ర ప్రభుత్వం యువతకు చేస్తున్న మోసాల పైన ఏఐవైఎఫ్ గా సమరశీల పోరాటాల కొనసాగించి ఉద్యోగ ఉపాధి హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డి సంతోష్ కుమార్ మాట్లాడుతూ డబల్ ఇంజన్ సర్కార్ అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ లో కూటమి పాలకుల మాటలు కోటలు దాటుతున్నాయి తప్ప ఆచరణ కడప దాటడం లేదని విమర్శించారు ఎన్నికలకు ముందు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇవ్వడమే కాకుండా ఎన్నికల నోటిఫికేషన్ ఆలయాపన జరిగితే నిరుద్యోగ భృతి కింద నెలకు 3000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి 18 నెలలు గడుస్తా ఉద్యోగాలకు నోటిఫికేషన్ గానీ, నిరుద్యోగ భృతి గురించి ఏమాత్రం పట్టించుకోవడంలేదని కావున కూటమి ప్రభుత్వాన్ని నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా యువతలో చైతన్యం నింపేందుకు ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ప్రచురితమైతున్న యువజన మాసపత్రికలో నిరుద్యోగులకు అవసరమైన సమాచారంతోపాటు కెరీర్ గైడెన్స్ గా కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యే వారికి ఉపయోగపడే విధంగా యువజన మాసపత్రికను ప్రచురించడం జరుగుతుందని యువజన మాస పత్రికను నిరుద్యోగులు అందరూ ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగరాముడు, జిల్లా ఉపాధ్యక్షులు కె శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, రామకృష్ణ ప్రభాకర్, చెక్కలి వెంకటేష్, రాజశేఖర్, రాష్ట్ర సమితి సభ్యులు రాజు, రమేష్, రాజీవ్, రణధీర్, బిసన్న తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జరిగిన దేశవ్యాప్త రెడ్డి కుల సంఘాల జాతీయ కాన్ఫరెన్స్




**నవంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** దేశవ్యాప్తంగా ఉన్న రెడ్డి సంఘాల సమన్వయంతో రెడ్డి కుల సంఘ కాన్ఫరెన్స్ ను ఘనంగా నిర్వహించారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన రెడ్డి సంఘాల ప్రతినిధులు, యువత, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సమాజం ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితులు, రాబోయే కాలంలో సమాజం తీసుకోవాల్సిన దిశా నిర్దేశం వంటి అనేక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా.. రెడ్డి సమాజ ఐక్యతను బలోపేతం చేయడం, అన్ని సంఘాలు ఒకే వేదికపైకి రావడం, యువత భవిష్యత్ కోసం ఉన్నత విద్య అవకాశాలు, స్కాలర్‌షిప్‌లు, కెరీర్ గైడెన్స్ పై ప్రత్యేక చర్చ, ప్రభుత్వ అలాగే ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాల విస్తరణ, టెక్నాలజీ ఆధారిత ఉద్యోగాలపై ప్రత్యేక సూచనలు, రెడ్డి యువతకు స్టార్టప్‌లు, బిజినెస్ డెవలప్మెంట్ కోసం మార్గదర్శక కార్యక్రమాల ఏర్పాటు, ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి కుటుంబాలకు సహాయక చర్యలు, సమాజం నుంచి విస్తృత స్థాయి భాగస్వామ్యం, దేశవ్యాప్తంగా రెడ్డి సంస్థల మధ్య సమన్వయం పెంచేందుకు కౌన్సిల్ ఏర్పాటు, రెడ్డి మహిళల సశక్తీకరణ, నాయకత్వ పాత్రలను పెంచడం, ఈ కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న రెడ్డి నాయకులు ఒకే లక్ష్యంతో ముందుకు సాగేందుకు గట్టి నిర్ణయాలు తీసుకున్నారు. సమాజ అభివృద్ధికి అనుసరించాల్సిన కార్యాచరణపై స్పష్టమైన అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి రెడ్డి సురేందర్ రెడ్డి, సాక్షి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి, లింగాల రామలింగారెడ్డి( వేల్పుల రాము), రాష్ట్ర జనరల్ సెక్రటరీ వెంకట సర్వోత్తమ్ రెడ్డి, నేషనల్ కన్వీనర్ వల్లపురెడ్డి వెంగళరెడ్డి, రాష్ట్ర ఐటి వింగ్ అధ్యక్షులు గిరిధర్ రెడ్డి, పల్నాడు జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి,రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసిన ఆర్ సి డి ఎస్ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

## వివాహ మహోత్సవానికి హాజరైన సెంట్రల్ ఎక్జిక్యూటివ్ మెంబర్ ఉమామహేశ్వర నాయుడు.





**కళ్యాణదుర్గం బీ నవంబర్ 30 ( ప్రజా జ్యోతి) డివిజన్ ఇంఛార్జి శివశంకర్.** కుందుర్పి మండలం మందలపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు సన్న దుర్గప్ప ఆహ్వానం మేరకు వారి కుమారుడు అంజి వెడ్స్ నవీన్ శ్రీ వివాహా వేడుకకు వరుడి స్వగృహంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు మరియు ఈ కార్యక్రమంలో కుందుర్పి మండల ఎంపీపీ కమలమ్మా నాగరాజు,అపిలేపల్లి సర్పంచ్ అతావుల్లా,జంబుగుంపల్లి సర్పంచ్ గంగాధర, మహంతాపురం ఎంపీటీసీ ఈరన్న,రామూ,ఐటీ వింగ్ మర్రిస్వామి,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లింగప్ప,అనుమప్ప,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ను లాంచ్ చేసిన వైసీపీ రాష్ట్ర నాయకులు ధరణీధర్ రెడ్డి

**-యమహా ఎక్స్ఎస్ఆర్ 155 మార్కెట్లోకి కొత్త బైక్**




**ఎమ్మిగనూరు నవంబర్ 30 (ప్రజా జ్యోతి):** స్థానిక పట్టణంలో గుడికల్ రోడ్డు నందు యమహా సాయి బైక్స్ షోరూం నందు యమహా ఎక్స్ఎస్ఆర్ 155 కొత్త బైక్ ను వైసిపి రాష్ట్ర నాయకులు వై ధరణీధర్ రెడ్డి లాంచ్ చేశారు.యువతను ఆకట్టుకునేలా యమహా కంపెనీ తన కొత్త బైక్ ను మార్కెట్లో విడుదల చేసిందని,యువతకు కొత్త రైడింగ్ అనుభవాన్ని అందిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రో, సాయికిరణ్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి,వంశీ కృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి

**– కృష్ణాపురం గ్రామంలో పల్లెపండుగ 2.0 పనులు ప్రారంభం**

**– సర్పంచ్ ప్రతినిధి అంబల్ల శ్రీనివాస్ రావు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** గ్రామాల అభివృద్ధి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కృష్ణాపురం గ్రామ సర్పంచ్ అంబల్ల శ్రీనివాస రావు అన్నారు. పొందూరు మండలం కృష్ణాపురం గ్రామంలో పల్లెపండుగ 2.0 లో భాగంగా గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారి పనులను ప్రారంభిస్తూ రోడ్డు వెడల్పు చేయడానికి కొలతలు వేసి సరిచేశారు. జనసేన పార్టీ జిల్లా కార్యనిర్వాహణ కమిటీ సభ్యులు గార బాబూరావు ,కూటమి నాయకులు కెల్ల పైడినాయుడు , వాళ్ళ రామారావు , కురిటి రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాపాక గ్రామంలో మన్ కీ బాత్ కార్యక్రమం







**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం రాపాక గ్రామంలో మండల అధ్యక్షులు గొర్లె వెంకట అప్పలనాయుడు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మన్ కీ బాత్ 128 వ ఎపిసోడ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు బీజేపీ నాయకులు ,కార్యకర్తలతో కలిసి వీక్షించారు. అనంతరం గ్రామంలో మన్ కీ బాత్ కార్యక్రమం గురించి తేజేశ్వరరావు గ్రామస్తులకు , నాయకులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు లోలుగు సింహాచలం ,ఓబీసీ స్టేట్ కో కన్వీనర్ సురేష్ బాబూసింగ్ ,ఓబీసీ జిల్లా కార్యదర్శి పేరూరు శ్రీనివాసరావు , బీజేపీ సీనియర్ నాయకులు వండానా నాగేశ్వరరావు , బలివాడ సత్యన్నారాయణ ,కొంచాడ నాగేశ్వరరావు , కందనలా లక్ష్మణరావు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల బూటకపు ఎన్కౌంటర్లను ఆపాలి

**పట్టుకొని కాల్చి చంపడం రాజ్యాంగ విరుద్ధం**

**లొంగిపోయేవారిని ఎన్కౌంటర్ చేయడం కరెక్ట్ కాదు**

**మావోయిస్టుల పట్ల కేంద్రం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**





**అన్నమయ్య జిల్లా నవంబర్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** కేంద్ర ప్రభుత్వం తక్షణమే బూటకపు ఎన్కౌంటర్లను ఆపాలని, మావోయిస్టులను పట్టుకొని కాల్చి చంపడం రాజ్యాంగ విరుద్ధమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఆరోపించారు ఆదివారం మదనపల్లి లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ పాల్గొని మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల మీద అనుసరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లొంగిపోతున్నవారిని ఎన్కౌంటర్ల పేరుతో చంపడం సరికాదని హితవు పలికారు. మావోయిస్టులు కూడా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని కోరారు. మావోయిస్టులను పట్టుకొని కాల్చి చంపుతున్నారని, ఇది రాజ్యాంగ విలువలను గౌరవించడం కాదని ఆరోపించారు.నాడు శాంతి చర్చలకు మావోయిస్టులు సిద్ధపడ్డారని.. మోదీ సర్కార్ చర్చలు జరపకుండా ఉద్యమాన్ని అంతం చేస్తామంటోందని, అది సాధ్యంకాదన్నారు.మావోయిస్టుల పట్ల కేంద్రం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని వారిని పట్టుకుని ఎన్ కౌంటర్ చేసి చంపుతున్నారన్నారు. ప్రశ్నించే ప్రతి ఒక్కరిపై కేంద్రం దాడి చేస్తోందన్నారు. కేంద్రానికి వ్యతిరేకంగా మాట్లాడితే.. జైళ్లకు పంపుతున్నారని మండిపడ్డారు.

## గుడిబండ రహదారిపై ఆటో డ్రైవర్ల సేవా స్ఫూర్తి........



**గుడిబండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 30:** గుడిబండ నుంచి రోడ్ల వైపుకు వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. వర్షాల కారణంగా రహదారి దెబ్బతిని, ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది. ఈ పరిస్థితిని గమనించిన స్థానిక ఆటో డ్రైవర్లు తమ వంతు బాధ్యతగా భావించి, స్వచ్ఛందంగా ముందుకొచ్చారు.తాము నిత్యం ప్రయాణించే మార్గం కావడంతో, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని మట్టి, రాళ్లను తెచ్చి గుంతలను పూడ్చారు. ఈ సేవా కార్యక్రమంలో పలువురు యువ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. తమ వాహనాలకు నష్టం వాటిల్లకుండా ఉండేందుకు, ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు ఈ చర్య చేపట్టినట్లు వారు తెలిపారు. స్థానికులు ఈ చర్యను అభినందిస్తున్నారు. "ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సమయంలో, సామాన్యులు ఇలా ముందుకు రావడం అభినందనీయం," అని ఓ వృద్ధుడు అభిప్రాయపడ్డారు. మరోవైపు, సంబంధిత అధికారులు ఈ విషయాన్ని గమనించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## దీన్నే హట్టి గ్రామంలో ఘనంగా జరిగిన పెళ్లి శుభకార్యక్రమం



**గుడిబండ, (ప్రజా జ్యోతి)నవంబర్ 30:**గుడిబండ :మండల పరిధిలోని దీన్నే హట్టి గ్రామంలో ఇటీవల జరిగిన ఓ పెళ్లి శుభకార్యక్రమం గ్రామ ప్రజల ఉత్సాహంతో, నాయకుల ఆశీస్సులతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వధూవరులను ఆశీర్వదిస్తూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి నాయకుడు, కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి కూడా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మండల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు ఈ శుభకార్యానికి విచ్చేసి తమ సానుభూతిని, శుభాకాంక్షలను తెలియజేశారు.పెళ్లి వేడుకను పురస్కరించుకుని గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై, వధూవరులకు తమ ప్రేమాభిమానాలను వ్యక్తం చేశారు. గ్రామంలోని యువత, మహిళా సంఘాలు, పెద్దలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. వివాహ వేడుకలో సంప్రదాయ సంగీతం, మంగళవాయిద్యాల నినాదం మధ్య వధూవరుల ప్రవేశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అతిథుల రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ శుభకార్యక్రమం గ్రామ ప్రజల మధ్య సానుకూలతను పెంపొందించింది.

## కసాపురం దేవాలయం అభివృద్ధి కొరకు ఈవో విజయరాజు చేస్తున్న కృషి అభినందనీయం:

**ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ మాదిగ**

**కసాపురం దేవస్థానంలో షాపింగ్ కాంప్లెక్స్ ల ఎంపికలో రిజర్వేషన్ ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీలకు కేటాయించాలి**

**గుంతకల్లు (ప్రజా జ్యోతి) నవంబర్ 30:** కసాపురం దేవస్థానం అభివృద్ధి కొరకు ఆలయ ఈవో విజయరాజు చేస్తున్న కృషి అభినందనీయ మని, ఈవో అంకితభావము కు ఆంజనేయ స్వామి భక్తులు, యావత్ హిందువుల తరఫున, గ్రామ ప్రజల తరఫున ఈవో విజయ రాజుకు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ మాదిగ బృందం ఈవో విజయరాజు ను కలసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు అనంతరం వారు మాట్లాడు తూ ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం పరిధిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ షెడ్లు లో కానీ, శాశ్వత నిర్మాణ కాంప్లెక్స్ లో గాని, ఉద్యోగ నియామక లలో గాని భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కుల రిజర్వేషన్ ప్రకారం కసాపురం గ్రామంలోని ఎస్సీ ఎస్టీ బీసీలకు కేటాయింపులు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షు లు తలారి వెంకటేష్ బృందం కసాపురం దేవస్థానం ఈవో విజయ రాజు తో చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీ. లక్ష్మీనారాయణ మాదిగ. గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

## డ్రగ్స్ వద్దు బ్రో-సైకిల్ తొక్కు బ్రో అవగాహన ర్యాలీలో సిఐ బిఎస్ అప్పారావు,ఎస్సై లక్ష్మి కాంతం





**కాకినాడ జిల్లా నవంబర్ 30:( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్పి జి బిందు మాధవ్,పెద్దాపురం డిఎస్ శ్రీహరిరాజు ఆదేశాలతో సిఐ బిఎస్ అప్పారావు,ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో 'ఫిట్ ఇండియా-సండే ఆన్ సైకిల్ ర్యాలీ'లో భాగంగా డ్రగ్స్ వద్దు బ్రో-సైకిల్ తొక్కు బ్రో అనే నినాదంతో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ సైకిల్ తొక్కుతూ నిర్వహించారు.ఆరోగ్యవంమైన సమాజాన్ని నిర్మించేందుకు,మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జరిగిన సైకిల్ ర్యాలీ స్థానిక పోలీస్ స్టేషన్ నుండి అల్లూరి సీతారామరాజు సెంటర్ వరకూ కొనసాగింది.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలనకు అందరూ భాగస్వాములు కావాలంటూ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా సిఐ బి ఎస్ అప్పారావు,ఎస్సై ఎస్ లక్ష్మికాంతం మాట్లాడుతూ రాష్ట్రాన్ని మాదక ద్రవ్య రహితంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈగల్ ను ఏర్పాటుచేసి డ్రగ్స్,గంజాయి నిర్మూలనకు కృషి చేస్తుందన్నారు.ఈగల్ నేతృత్వంలో జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనకై అవగాహన సైకిల్ ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసలు కాకూడదంటూ యువతకు అవగాహన కల్పించామని తెలిపారు.డ్రగ్స్ కు బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.ఎవరికైనా డ్రగ్స్ సంబంధిత సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1972కు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, స్థానిక యువత ఉత్సాహంగా పాల్గొన్నారు

## ఏకగ్రీవంగా ఏ.పి.టి.ఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**– అధ్యక్షులుగా మొగదాల రమణా రావు ,ఉపాధ్యక్షులుగా రఘుపతి రాఘవ నాయుడు ,ప్రధాన కార్యదర్శిగా గురుగుబెల్లి శ్రీనివాస రావు**







**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల ఏ.పి.టి.ఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ కార్యక్రమం పొందూరు మండల కేంద్రంలో ఏం.పి.యు.పి - 1 పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికకు ఎన్నికల అధికారిగా మజ్జి.మదన్ మోహన్ , పప్పల తిరుమల రావు వ్యవహరించారు. ఈ ఎన్నికలో అధ్యక్షులుగా మొగదాల రమణా రావు ,ఉపాధ్యక్షులుగా రఘుపతి రాఘవ నాయుడు , గుడిశా జవహర్ గుప్తా , చింతాడ విజయ బాల , దండా శ్రీనివాస రావు ,ప్రధాన కార్యదర్శులుగా గురుగుబెల్లి శ్రీనివాస రావు , దుంపల శ్రీనివాస రావు , దుంపా రవికుమార్ ,పైడి రవిబాబు , పప్పల రవణ మూర్తి ,మాడుగుల రోజా , తూతిక పాపారావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్మోహన్ , జిల్లా కార్యదర్శి పప్పల తిరుమలరావు ,పేడాడ లక్ష్మణరావు, కోరుకొండ విజయ్ కుమార్, దుంపల శ్రీనివాసరావు,,పాశపు సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ వెనుకబాటు తనానికి చంద్రబాబు నాయుడే కారణం

**– సి. పి. ఐ. ఏం. ఎల్.**




**నవంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** డిసెంబర్ 6,7 తేదీలలో కడపలో జరుగు 9వ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని పిలుపు నిస్తున్న సి. పి.ఐ ఏం. ఎల్. లిబరేషన్ జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య. రివేల్యూషనరీ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ నందు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు పాల్గొన్న చర్చలో మాట్లాడుతున్న సి. పి. ఐ. ఏం. ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ వెనుకబాటు తనానికి అనేకమంది కారుకులైనప్పటికీ ప్రధాన కారకుడు చంద్రబాబు నాయుడు అని విమర్శించారు. 2014 విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించడంలో చంద్రబాబు నాయుడు విఫలము చెందారని తెలిపారు. గత ఎనిమిది నెలల క్రితం కడపలో జరిగిన తెలుగుదేశం మహానాడు కార్యక్రమంలో లక్షల మంది ప్రజానీకం సమక్షంలో పది రోజులలో కడపలో ఉక్కు పరిశ్రమ ప్రారంభిస్తామని ప్రకటించారని, అయితే ఆ ప్రకటన వెనుక మోసపూరితమైన కుట్ర దాగుందని అన్నారు. అనేక సంవత్సరాల నుండి శ్రీ బాగ్ ఒప్పందాన్ని, 2014 విభజన చట్టాన్ని అమలు చేయాలని అనేక ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు పోరాటము చేస్తున్న సంగతి విదతమేనని అయితే ఆ కోణంలో కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని రాయలసీమ వ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తున్న సంగతి చంద్రబాబు నాయుడు కు తెలిసినప్పటికీ ఆయన కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరపకుండా, పార్లమెంటులో బిల్లు పాస్ చేయించకుండా, స్టీల్ అథారిటీ వారి అనుమతి పొందకుండా నేరుగా కడపలో ఉక్కు పరిశ్రమ ప్రారంభిస్తామని చెప్పడం కుట్రలో భాగమేనని అని అన్నారు. రాయలసీమ ఆర్థిక అభివృద్ధికి దోహదపడే ఉక్కు పరిశ్రమను గాలికి వదిలేయడమే కాకుండా గత ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని కల్పిస్తూ తీసుకున్న 590 జి.ఓ వలన మరోసారి రాయలసీమ అభివృద్ధిని 30 సంవత్సరాల వెనక్కి నెట్టి వేయడమేనని అన్నారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం పవన్ కళ్యాణ్ ఎన్నికల హామీలను విస్మరించి సనాతన ధర్మం పేరుతో మతాల మధ్య కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. డిసెంబర్ 6,7 తేదీలలో కడపలో జరుగు సి. పి. ఐ. ఏం. ఎల్. లిబరేషన్ రాష్ట్ర మహాసభలలో విభజన చట్టంలోని అంశాల పైన చర్చించి తీర్మానం చేసుకుని ప్రత్యేక ఉద్యమాన్ని నిర్మిస్తామని అన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కష్టజీవుల కష్టాన్ని కార్పోరేట్ల కు దోచిపెడుతుంది

.రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు.

**పోదూరు, నవంబర్ 30,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కష్టజీవుల కష్టాన్ని కార్పోరేట్ల కు దోచిపెడుతుందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో శ్రీలక్ష్మి జనార్ధన స్వామి కల్యాణమండపంలో ఆదివారంసీఐటీయూ జిల్లా 13వ మహాసభ రెండవరోజు జిల్లా అధ్యక్షులు జె వి ఎన్ గోపాలన్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్బంగా కె ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సిఐటియు ఆర్థిక పోరాటాలతో పాటు వ్యవస్థను మార్చేందుకు పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. సిఐటియు 1971లో ఆవిర్భవించిన తర్వాత కార్మిక వర్గ పోరాటాలను నిర్వహిస్తూ వస్తుందన్నారు. సిఐటియుకి రెండు లక్ష్యాలు ఉన్నాయని ఒకటి కార్మిక వర్గ ఐక్యత, వేతనాలు పనిగంటలు చట్టాల అమలు కోసం పోరాటాలు చేయడం రెండవది దోపిడీ లేని సమాజాన్ని నిర్మించడం లక్ష్యంగా చేసుకుని దేశంలో పని చేస్తుందన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను చట్టాలను కాలరాస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏకపక్షంగా నిర్ణయాలు చేస్తున్నాయన్నారు. వీటికి ప్రతిఘటన తప్ప మరో మార్గం లేదని అన్నారు. దేశంలో ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు అన్ని తరగతుల ప్రజలను సమీకరించి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న కాలంలో అలాంటి గొప్ప ప్రతిఘటనతో ఈ విధానాల్ని ఎదుర్కోగలమన్నారు. దేశంలో రాష్ట్రంలో కొత్త తరహా పాలన సాగుతుందని, కార్పొరేట్ శక్తులు దళారులు కలిపి ప్రజల్ని భ్రమలకు గురిచేసి పాలన సాగిస్తున్నారన్నారు.



ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కోసం రోడ్డు ఎక్కడం తప్ప మరో మార్గం లేదని అర్థం చేసుకుంటున్నారని అన్నారు. చిన్న చిన్న సమస్యలకు కూడా రోడ్డుమీదకి రావలసిన పరిస్థితి నేడు ఏర్పడిందన్నారు. ప్రపంచంలో వ్యవస్థలను మార్చే పోరాటాలు భారత్ చుట్టూ ఉన్న దేశాలలో జరుగుతున్నాయని భారత్ లో కూడా అలాంటి ప్రతిఘటన తప్పదని అన్నారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ విధానాలను అనుసరిస్తూ పని గంటల మార్పు వ్యవసాయ రంగంలో మార్పులు విద్య, వైద్య రంగాలలో మార్పులు ఇవన్నీ ప్రజలకున్న సౌకర్యాలను కుదించే ప్రయత్నంలో భాగమేనని అన్నారు. ప్రశ్నించడానికి వచ్చానని చెప్పిన నాయకుడు ఈ కాలంలో సనాతన ధర్మం పేరుతో ప్రజల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడం తప్ప ఒక్క సమస్యను కూడా పరిష్కారం చేయలేకపోయారన్నారు. చివరికి విశాఖ ఉక్కు లాంటి ప్రతిష్టాత్మక పరిశ్రమని అమ్మేస్తుంటే ఆపగలిగే శక్తి నేటి కూటమి పాలకులకు లేదని విమర్శించారు . అది ప్రజా ఉద్యమాల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. మహాసభలో ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేయాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు



అమలు చేయాలని స్కీం వర్కర్లకు వేతనాలు పెంచాలని పి ఫోర్ విధానాన్ని రద్దు చేయాలని విశాఖ ఉక్కు విద్యుత్తును ప్రభుత్వమే నిర్వహించాలని మహాసభ తీర్మానాలను ఆమోదించింది. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే క్రాంతి బాబు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా నాయకురాలు కే పద్మజ మహాసభలో పాల్గొని సౌహార్ధ సందేశాలు అందించారు. మహాసభలో భవిష్యత్తు కర్తవ్యాలను కే రాజా రామ్మోహన్ రాయ్ వివరించారు.అనంతరం నూతన కమిటిని ఎన్నికున్నారు. జెవిన్వి గోపాలం, బి వాసుదేవరావు, కేతా గోపాలన్,కర్రి నాగేశ్వరరావు, పివి ప్రతాప్, ఎం ఆంజనేయులు, ఎం త్రిమూర్తులు, డి కళ్యాణి, తెలగంశెట్టి సత్యనారాయణ, సూర్నిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి

ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి జాఫర్

**రాయచోటి నవంబర్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ముస్లిం మైనారిటీల రాజ్యాంగబద్ధ హక్కులు, సామాజిక భద్రత, విద్యాఆర్థిక పురోగతిని నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి జాఫర్ అన్నారు ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో రాయచోటి నియోజకవర్గ ఇన్సాప్ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల దేశంలో రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న వివక్షాత్మక ఘటనలు, సంక్షేమ పథకాల అమలులో లోపాలు, మరియు సమాజంలో పెరుగుతున్న అసహనం మైనారిటీల భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయని ముస్లిం మైనారిటీ సమాజం రాజ్యాంగం ఇచ్చిన మౌలిక హక్కులు, సమాన అవకాశాలు, మత స్వేచ్ఛ, విద్యాఆర్థిక సహకారం పొందడంలో అడ్డంకులు అడ్డంకులు ఎదుర్కొం టున్నారని ప్రభుత్వం అందించాల్సిన పథకాలు, ప్రత్యేక నిధులు, విద్యావకాశాలు, హౌసింగ్, హెల్త్, స్కాలర్‌షిప్‌లు



పూర్తిస్థాయిలో అమలు కాలేదు అన్నారు,మైనారిటీ సంక్షేమ శాఖ నిధులను పెంచి, పారదర్శకంగా వినియోగించాలి. ప్రతి జిల్లాలో మైనారిటీ హెల్ప్ సెంటర్ మరియు లీగల్ ఎయిడ్ సపోర్ట్ ఏర్పాటుచేయాలి.ముస్లిం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పాఠశాల కాలేజీలలో ప్రత్యేక కోచింగ్ సదుపాయాలు ఇవ్వాలి. ముస్లిం మైనారిటీలకు ఉద్యోగాలలో, స్వయం ఉపాధి పథకాలలో ప్రాధాన్యత కల్పించాలి. మైనారిటీ ప్రాంతాల్లో రోడ్లు, నీరు, విద్యుత్, ఆరోగ్య కేంద్రాలు వంటి మౌలిక వసతులు మెరుగుపరచాలి.సమాజంలో ద్వేషం, వివక్ష, హింస ప్రేరేపించే అంశాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. ముస్లిం మహిళలకు విద్యాఆర్థిక సహాయం, స్వయం ఉపాధి ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టాలి.ముస్లిం మైనారిటీ సమాజం అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధిలో అంతర్భాగం. సమానత్వం, సహకారం, సామాజిక న్యాయం కోసం ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ముస్లిం మైనారిటీల హక్కుల పరిరక్షణకు ఎల్లప్పుడూ ఇన్సాఫ్ సంఘం పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఇన్సాబ్ సంఘం అన్నమయ్య జిల్లా నిర్మాణ బాధ్యులు సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, ఇన్సాఫ్ నియోజకవర్గ నాయకులు నవాజ్, అస్లాం, ఫజల్, రఫీ, తదితరులు పాల్గొన్నారు

# కుటుంబ విలువల్ని తుంగలో తొక్కి... రాబందులా శవ రాజకీయాలు చేస్తున్న రంగయ్య....

వాల్మీకి స్టేట్ డైరెక్టర్ వైపీ రమేష్.
శవ రాజకీయాలు చేస్తే వైసీపీ కార్యాలయం ముందు మేము ఆత్మహత్య చేసుకుంటాం.. శ్రావణి కుటుంబ సభ్యులు.
చిన్నారికి భవిష్యత్తు కోసం రెండు లక్షలు ఎమ్మెల్యే అమిలినేని అందించి చదువు బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.. .శ్రావణి కుటుంబ సభ్యులు.

**కళ్యాణదుర్గం బీ నవంబర్ 30 ( ప్రజా జ్యోతి) డివిజన్ ఇంఛార్జి శివ శంకర్.** నేడు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపి.రమేష్ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రావణి తల్లిదండ్రు లు మాట్లాడుతూ, కళ్యాణదుర్గం పట్టణంలో వైసీపీ ఇంచార్జ్ రంగయ్య శవ రాజకీయాలు చేస్తున్నాడు,మా అమ్మాయి చావును తన రాజకీయ ప్రయోజనాలకు వాడుతున్నాడు,మీకు కావాల్సింది అదే అయితే మేమే మీ వైసీపీ కార్యాలయం ముందుకు వచ్చి ఆత్మహత్య చేసుకుంటాం మా శవాలతో కూడా రాజకీయం చేసుకోండి అంటూ శ్రావణి తల్లిదండ్రులు నాగరాజు,రామాంజనమ్మ వాపోయారు.నిన్నటి రోజు రంగయ్య మీడియాలో డబ్బులు తీసుకుని లొంగిపోయారు అంటూ శ్రావణి కుటుంబ సభ్యుల మీద చేసిన వ్యాఖ్యలతో నేడు శ్రావణి తల్లిదండ్రులు, బంధువులు,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్ మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా శ్రావణి తండ్రి నాగరాజు మాట్లాడుతూ నాడు మా కుమార్తె చనిపోయిన రోజున వైసీపీ నాయకులు చాలా మంది మమ్మల్ని ప్రలోబ పెట్టేందుకు ప్రయత్నించారు అయితే మేము వారి మాటలు వినలేదు.ఏకంగా మహిళా నాయకులు,కొంతమంది మహిళా సంఘాల వారిని పంపి టీడీపీ వారి మీద కేసులు పెట్టేందుకు మృతదేహన్ని రోడ్డుపైన ఉంచి ధర్నా చేద్దాం అంటూ చెప్పినా మేము పట్టించుకోలేదు.నేడు తిరిగి రంగయ్య వల్ల మా కుటుంబాన్ని చులకనగా చూస్తున్నారని, ఏకంగా డబ్బులు తీసుకుని రాజీ అయ్యామని బ్రోకర్లుగా చూస్తున్నారని ఇక మా కుటుంబాన్ని మీడియా ముందుకు తీసుకువచ్చి మమ్మల్ని ఇబ్బంది పెడితే మేమే వైసీపీ కార్యాలయం ముందు ఆత్మహత్య చేసుకుంటామని అప్పుడు మా శవాలతో కూడా రాజకీయం చేసుకోవాలని రంగయ్యపై విరుచుకుపడ్డారు.మా అమ్మాయి ఆత్మహత్య వల్ల అనాథగా మారిన చిన్నారికి భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశ్యంతో చిన్నారి పేరు మీద రెండు లక్షల రూపాయలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఫిక్స్ డిపాజిట్ చేశారని,చిన్నారి చదువు బాధ్యత కూడా తీసుకుంటామని చెప్పారని తెలిపారు.మా అమ్మాయి లాగ మరో అమ్మాయికి ఇలా జరగకుండా భర్త,అత్త,మామలకు శిక్ష పడాలని మీడియా ముందు వాపోయారు.వైపీ రమేష్ మాట్లాడుతూ రంగయ్య కళ్యాణదుర్గంలో ఎన్నడూ లేని కొత్త





వరవడికి శ్రీకారం చుట్టారని వాళ్ల పార్టీ అధ్యక్షుడు జగన్ మాదిరే ఎక్కడ శవం కనపడితే అక్కడ రాజకీయం చేయడం మొదలు పెట్టారని,కుటుంబ విలువల్ని తుంగలో తొక్కి కేవలం శవ,కుల రాజకీయాలు చేస్తున్నారని ఇలాంటివి మానుకోక పోతే మీకు సరైన గుణపాఠం వాల్మీకులే చెబుతారని ఈ సందర్భంగా రాష్ట్ర డైరెక్టర్ వైపీ.రమేష్ వివరించారు.

## పిసిగిరి పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గుడిబండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 30** గుడిబండ మండల పరిధిలోని పిసిగిరి పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20102011 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు నవంబర్ 30 ఆదివారం ఉదయం 9:20 గంటలకు పాఠశాల ఆవరణలో ఆత్మీయంగా సమావేశమయ్యారు. “శ్రీ విఘ్నేశ్వర నమః”తో ప్రారంభమైన ఈ కార్యక్రమం, సరస్వతి మరియు లక్ష్మీ దేవతల ఆశీస్సులతో, విద్యా సంపదల పునఃస్మరణగా నిలిచింది.పూర్వ విద్యార్థుల మధ్య మధుర జ్ఞాపకాలు, నవ్వులు, హృదయాన్ని తాకే సంభాషణలు చోటుచేసుకున్నాయి. కృష్ణమూర్తి, ఆదినారాయణ, నారాయణ నాయక్, నరసింహమూర్తి, శ్రీనివాస్, శివశంకర్, తిప్పేస్వామి, జగన్నాయక్, షబ్బీర్, సూర్యనారాయణ, రమేష్, సుజాత, శారా, లోకేష్, డై.వై. యంజరప్ప తదితరులు హాజరై, తమ విద్యా కాలపు అనుభవాలను పంచుకున్నారు.“ఆ రోజుల్లో బోర్డు పరీక్షల కోసం కలిసి చదువుకున్న రాత్రులు ఇప్పటికీ గుర్తొస్తున్నాయి” అని శ్రీనివాస్ చెప్పగా, “గురువుల కఠిన శిక్షణే నేడు మాకు మార్గదర్శిగా



నిలిచింది” అని నారాయణ నాయక్ భావోద్వేగంగా తెలిపారు. “పాఠశాల ప్రాంగణంలో తిరిగి అడుగుపెట్టిన క్షణమే గుండె గుబులెత్తింది” అని సుజాత చెప్పిన మాటలు అందరి హృదయాలను తాకాయి.ఈ సమావేశం ద్వారా పూర్వ విద్యార్థుల మధ్య అనుబంధం మరింత బలపడింది. “ఇది కేవలం సమావేశం కాదు, మన జీవిత ప్రయాణంలో ఒక మధుర మలుపు” అని తిప్పేస్వామి వ్యాఖ్యానించారు. “ఇలాంటి సమావేశాలు తరచూ జరగాలి” అని జగన్నాయక్ అభిప్రాయపడ్డారు.స్నేహబంధం, గౌరవం, గర్వంఈ మూడు భావనలు ఒకే వేదికపై కలిసిన ఈ ఆత్మీయ సమ్మేళనం, పాఠశాల గోడల మధ్య నిండిన జ్ఞాపకాల్ని తిరిగి జీవింపజేసింది.

## బ్రహ్మంగారి మఠం లో ఘనంగా జరిగిన హిందూ సమ్మేళనం సభ





**నవంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** అంగరంగ వైభవం గా సమ్మేళనం నిర్వహిస్తున్న నిర్వాహకులు.ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు హిందు మతం విశ్వాసాలు, సంప్రదాయాలు, సంస్కృతి, సంఘీభావాన్ని ప్రతిబింబించే విధంగా సభ. హిందువులు సంగటితం కావాలి, హిందూ సంప్రదాయలు నిలబడాలన్నదే ముఖ్య ఉద్దేశ్యం అంటు సభ. సాంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక ప్రసంగాలు భజన కోలాటం వంటి కార్యక్రమలు ఉల్లాసంగా నిర్వహణ. అనంతరం హిందూ సమ్మేళనం సభ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న నిర్వాహకులు. హిందువులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపు .హాజరయిన ఆధ్యాత్మిక ప్రసంగీకులు, ప్రముఖులు.

## శ్రీవారి సన్నిధిలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ



**ఏమ్మిగనూరు నవంబర్ (ప్రజా జ్యోతి):** కలియుగ దైవం తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని ఆదివారం పీఏసీ సభ్యుడు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేను ఆశీర్వదించి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు పాడి పంటలతో కళకళలాడాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## గుండెపోటుతో ఎమ్మిగనూరు ఆర్టీసీ కండక్టర్ మృతి



**ఎమ్మిగనూరునవంబర్ 30(ప్రజా జ్యోతి):** ఏపీఎస్ఆర్టీసీ డిపోలో కండక్టర్గా విధులు నిర్వహించే సాదిక్ (52) గుండెపోటుతో ఇంట్లో కుప్పకూలారు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. కండక్టర్ సాదిక్ మృతిపై నేషనల్ మజ్దూరీర్ యూనిటీ అసోసియేషన్ కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ సంతాపం వ్యక్తం చేశారు. సాదిక్ విధుల పట్ల అంకితభావంతో పనిచేసేవారని ఆయన కొనియాడారు.

## కారుణ్య నియామకాల కింద వెంటనే తీసుకోవాలి’



**ఎమ్మిగనూరు నవంబర్ 30(ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీలో పనిచేస్తూ మరణించిన 13 మంది పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. కారుణ్య నియామకాల కింద ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగుతోంది. ఆదివారం 14వ రోజు నిరాహార దీక్షలో భాగంగా మోకాళ్లపై కూర్చుని వినూత్నంగా నిరసన తెలిపారు. మునిసిపల్ అధికారులు నిర్లక్ష్యం వీడాలన్నారు.

## టూ టౌన్ పి.ఎస్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ నేరాలకు పాల్పడిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన సి.ఐ సదాశివయ్య



**నవంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో క్రికెట్ బెట్టింగ్ కేసుల్లో ఉన్న వారికి సి.ఐ సదాశివయ్య ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తన తో జీవించాలని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉమ్మడి జిల్లాల కడప డి సి ఓ అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి.

తుమ్మల లవకుమార్ ఏఐఎస్ఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**రాయచోటి నవంబర్ 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఉమ్మడి కడప జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థను ముట్టడిస్తామని ఆలిండియా స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల లవకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా లలోని గురుకుల పాఠశాలలను గాలికి వదిలేసి ధనార్జనే ధ్యేయంగా అవినీతికి పాల్పడుతూ తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తు న్నారని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆదేశాలను తుంగలోకి తొక్కి ఏమాత్రం పట్టించుకోకుండా తన కారు నడుపుట కొరకు వాయలపాడు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పనిచేయుచున్న ఒక రికార్డు అసిస్టెంట్ ను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జిల్లా కార్యాలయానికి బదిలీ చేసుకొని అతనికి జూనియర్ అసిస్టెంట్ గా ప్రమోషన్ ఇచ్చి తన కార్ డ్రైవర్ గా పెట్టుకోవడం జరిగిందన్నారు. కానీ మిగతా అదే డిపార్ట్మెంట్ కి సంబంధించిన ఉద్యోగులు మాకు ఆరోగ్యాలు బాగాలేవు మమ్మల్ని వేరే చోటికి బదిలీ చేయమని పలుమార్లు విన్నవించుకున్న డిసిఓ గారు కనికరం చూపకుండా నా చేతుల్లో ఏమీ లేదు నేను రిటైర్డ్ అయ్యేంతవరకు నేను ఏమి చేయలేను నన్ను ఎవరు అడగద్దు మీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకొని బదిలీ చేపించుకోవచ్చని తెలియజేశారనీ వారు తెలిపారన్నారు. అంతేకాకుండా ఉమ్మడి కడప జిల్లాలోని కొన్ని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు ప్రధానమంత్రి శ్రీ (పీఎం శ్రీ ) ఎంపిక కాబడిన పాఠశాలల ప్రిన్సిపల్ తో బేరసారాలు కుదుర్చుకొని డిసిఓ గారు వాటలు పంచుకోవడం కూడా జరిగిందన్నారు. ఇటీవల తాత్కాలిక ఉపాధ్యాయుల సర్దుబాటులో కూడా డి సి ఓ గారు గత 15 సం.. ల నుంచి పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయురాలు గుండ్లగుంట గురుకుల పాఠశాల అడగగా గుండ్లగుంట గురుకుల పాఠశాల ఇచ్చినట్టే ఇచ్చి ఈమె కంటే తక్కువ సర్వీస్ ఉన్న వ్యక్తి మరియు అర్హత లేని ఉపాధ్యాయురాలని నియమించడం జరిగిందన్నారు. అంతేకాకుండా జిల్లా లలో కొందరు ప్రిన్సిపల్ లను వెనకేసుకొచ్చుకుంటూ కొన్ని పాఠశాలలో పనిచేస్తున్న టీచింగ్ స్టాఫ్ ని, నాన్ టీచింగ్ స్టాఫ్ ని ప్రిన్సిపల్ ల సహకారంతో ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. ఇటీవల తాత్కాలిక ఉపాధ్యాయుల నూతన పోస్టుల కోసము నోటిఫికేషన్ ఇచ్చి డెమోకు పిలవడం జరిగింది. డెమోకు క్వాలిఫికేషన్ లేని అంటే విద్యార్హతలు లేని వ్యక్తులను కూడా వారు అప్లికేషన్ పరిగణలోకి తీసుకోవడం కూడా జరిగిందన్నారు. అంతేకాకుండా డెమోకు సొసైటీ లోని ఉపాధ్యాయులు కాకుండా బయట వ్యక్తులను పిలవడానికి ఎవరు పర్మిషన్ ఇచ్చారు ఎవరు సర్కులర్ ఇచ్చారు అని డిసిఓ గారిని కొందరు అడగగా నాకు హెడ్ ఆఫీస్ వారు ఓరల్ గా చెప్పారు అని చెప్పడం జరిగిందన్నారు. కడప ఉమ్మడి జిల్లాల డిసిఓ గారు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ విద్యాలయ సంస్థ ఆదేశాలను ఎక్కడ పాటించకుండా తన అనుకూలమైన వ్యక్తుల కోసము 11 గంటలకు జరగాల్సిన డెమో తన అనుకూలమైన వ్యక్తులు డెమో రావడం కోసం వారి రాక కోసం ఎదురు చూస్తూ వచ్చిన అభ్యర్థులందరినీ గంటసేపు ఎదురుచూపించి 12 గంటలకు డెమో స్టార్ట్ చేసి తను డెమోకు పిలుసుకున్న ప్రైవేటు వ్యక్తులను కమిటీలో చేర్చి తన ఇష్టానుసారంగా ప్రవర్తించడం జరిగింది . అంతేకాదు ఈమె ఏ స్కూలుకు వెళ్లిన అక్కడ కొన్ని బహుమతులు తీసుకొని పిల్లల సంక్షేమాన్ని గాలికి వదిలేస్తున్నారనీ అన్నారు. ఇటీవల రైల్వే కోడూరులో ఒక నెల నుండి పిల్లలకు సరైన భోజనం అందించకుండా ఉంటే ప్రజా సంఘాల వారు అడగగా నెల తరువాత ఆ ప్రిన్సిపల్ గారికి మెమో ఇవ్వడం జరిగింది. ఇవన్నీ చూస్తూ ఎవరైనా ప్రశ్నిస్తే నాకేమీ తెలియదు నన్ను మీరు ఏమి అడగవద్దు అంటూ దాటవేస్తూ నేను ఆరు నెలలు వెళ్లిపోతా రిటైర్డ్ అయిపోతా అప్పటి వరకు నన్ను ఏం అడగద్దని తిరుగు సమాధానం చెబుతున్నారు, ఇలానే చూస్తూ పోతే విద్యార్థినీ విద్యార్థులకు, ఏదో ఒక చోట నష్టం జరుగుతూనే ఉంది కనుక ఉన్నతాధికారులు కలగజేసుకొని తక్షణమే విచారణ కమిటీ వేసి సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను బహిరంగపరచి, శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆలిండియా స్టూడెంట్ అసోసియేషన్ ఏఐఎస్ఏ తరపున మేముతెలియజేస్తున్నాము. లేని పక్షంలో గుంటూరు జిల్లాలోని తాడేపల్లి ప్రధాన కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం కూడా చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్,జిల్లా నాయకులు సిద్దు కుమార్, రాంప్రసాద్, హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ముమ్మరం చేసయాలి

తూకాల్లోనూ, తేమశాతం పేరుతో మోసం అరికట్టాలి

ఏపి కౌలురైతుల సంఘం డిమాండ్



**పోడూరు, నవంబర్ 30,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** తుకాల్లో ను, తేమ శాతం పేరుతో మోసం పై అధికారులు అరికట్టాలని, ధాన్యం కొనుగోలుపై అధికారులు ఎన్ని ప్రకటనలు చేసిన తూకాల్లో మోసాలు, తేమశాతం పేరుతో దోపిడి ఆగడంలేదని అధికారులు అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు విమర్శించారు. జిల్లాలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్ళు పరిశీలించేందుకు పెనుమంట్ర, ఇరగవరం, పెనుగొండ, పోడూరు మండలాల్లో పర్యటించి ధాన్యం కొనుగోలు సమస్యలపై రైతులతో మాట్లాడామన్నారు. జిల్లాలో పంటదశలో అధిక వర్షాలు, తుఫాను కారణంగా వరి పంట దిగుబడి బాగా తగ్గిపోయిందన్నారు. కోసిన వెంటనే పట్టే కొట్టూపట్టు ధాన్యమే ఎకరాకు 20 నుండి 25 బస్తాల వరకు అవుతుందని అదే ఆరుదల ధాన్యం మరింత దిగుబడి తగ్గుతుందని తెలిపారు. కౌలు కాకుండా పెట్టుబడే ఎకరాకు 30 వేల వరకు అయ్యిందని రైతులు తెలిపారన్నారు. దీనికితోడు ధాన్యం పట్టేటప్పుడు సంచితో కలిపి 40 కేజీల 600 గ్రాములు తూయాల్సి వుండగా అదనంగా మరో 600 గ్రాములు వేసి 41 కేజీల 200 గ్రాములు తూస్తున్నారని ఆరోపించారు. దీంతో రైతులు100 సారముటలకు 60 కేజీల ధాన్య నష్టపోతున్నారని ఏ సరుకైనా అదనంగా 50 గ్రాములు కూడా వేయరని పంటలు పండించే రైతులు,కౌలురైతుల వద్ద వందలాది కేజీలు, వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పలువురు కౌలురైతులు మాట్లాడుతూ దీనికి తోడు ధాన్యం మిల్లు వద్దకు వెళ్ళాక రైతుసేవా కేంద్రంలో వచ్చిన తేమశాతం ఆమోదించడం లేదని నాలుగు పాయింట్లు ఎక్కువ చూపించి ధాన్యం కానీ, డబ్బులు కానీ తీసుకుంటున్నార ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లోతక్షణం ధాన్యం కొనుగోలు ముమ్మరం చేయాలని, కళ్ళాల్లో ధాన్యంపై కప్పుకునేలా బరకాలు ఇవ్వాలని తూకాల్లో మోసాలు, తేమశాతం దోపిడీని అరికట్టి కౌలురైతులను కాపాడాలని అధికారులను కోరామన్నారు. ఈకార్యక్రమంలో కౌలురైతులు గునుపూడి సన్యాసిరావు, గునుపూడి నాగేష్, భాస్కర్ రెడ్డి,సోల శ్రీను,తాడి వీర్రాజు, గొల్ల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరిగే సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్లు విడుదల



**డోన్ ప్రజా జ్యోతి న్యూస్** గత మూడు సంవత్సరాల కాలంలో పోరాటాలను సమీక్షించుకొని రాబోవు కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక కర్షక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సమాయత్తం అయ్యేందుకు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరిగే సిఐటియు అఖిలభారత మహాసభ లలో చర్చించి భవిష్యత్ కార్యాచరణకు కార్మికులను ఉద్యోగులను ప్రజలను ఐక్యం చేయడం జరుగుతుందని కావున మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.మాణిక్యం శెట్టి,టి. శివరాం ,మండల కన్వీనర్,ఏవి.భాస్కర్ రెడ్డి,కో కన్వీనర్బి నాగమద్దయ్య ,సీనియర్ నాయకులు జి.కొండయ్య, పి.రామాంజనేయులు, మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్. సుబ్బారెడ్డి,కె. వెంకటేశ్వర్లు, చంద్రశేఖరరెడ్డి,భోగేశ్వర్ రెడ్డి,ఘణ మద్దిలేటి, పుల్లయ్య, బాబయ్య లు ఆదివారం స్థానిక కొండపేటలోని డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో అఖిల భారత మహాసభల పోస్టర్లను విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రకటించిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను కేరళ రాష్ట్రంలో అమలు చేయబోమని కార్మిక మంత్రి మరియు కేరళ ముఖ్యమంత్రి బహిరంగంగా ప్రకటించడం సంతోషకరమని సిపిఎం నాయకత్వంలోని కేరళ రాష్ట్ర ప్రభుత్వానికి కార్మిక వర్గం తరపున ధన్యవాదాలు తెలిపారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 12 సంవత్సరాల కాలంగా కార్మికులను నయా బానిసలుగా చేసే విధానాలను అమలు చేస్తున్నదని దానికి మన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వంత పాడడం తప్ప కార్మికుల ప్రయోజనాలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా బ్రిటిష్ కాలం నాటి నుండి కార్మికులు పోరాడి ప్రాణత్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కాలరాసి కేవలం పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు ప్రయోజనా లు కలిగే విధంగా చట్టాలలో మార్పులు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చారని అదేవిధంగా ప్రపంచ దేశాలన్నీ అమలు చేస్తున్నటువంటి 8 గంటల పని విధానాన్ని తుంగలో తొక్కి మన దేశంలో మాత్రం 13 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి సిద్ధపడడం చూస్తుంటే మోడీ బాబు కార్మిక వర్గ ద్రోహులుగా చరిత్రలో నిలిచిపోతారని వారు అన్నారు.లేబర్ కోడ్ ల అమలుకు నోటిఫికేషన్ జారీ చేసిన "నవంబర్ 21 కార్మిక వర్గానికి బ్లాక్ డే" గా వారు అభివర్ణించారు. అభివృద్ధి మాటున కార్మికుల యొక్క శ్రమను అధికారికంగా పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు దోచిపెట్టడం తప్ప మరొకటి కాదన్నారు.మరో ప్రక్క బిఎస్ఎన్ఎల్ ,రైల్వే, రక్షణ, ఎల్ఐసి,పోస్టల్,బ్యాంకులు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను అధాని అంబానీలకు కారుచౌకగా అప్పజెప్పడం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేయడం దుర్మార్గం అన్నారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఏకపక్ష నిరంకుశ విధానాలతో కార్మికులకు ఉద్యోగులకు ప్రజలకు అనేక ఇబ్బందులు రాబోవు కాలంలో ఎదురవుతాయన్నారు .బిజెపి, ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు చేసే దుర్మార్గమైన విధానాలకు వ్యతిరేకంగా కార్మికులను ఉద్యోగులను ప్రజలను చైతన్యపరిచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగే విధంగా పోరాటాలను ఉధృతం చేస్తామని వారు అన్నారు.నాలుగవ తేదీ మహాసభల అనంతరం విశాఖపట్నంలో లక్షలాది మంది కార్మికులు ఉద్యోగులతో భారీ బహిరంగ సభ జరిపి ప్రభుత్వానికి ఒక హెచ్చరిక పంపించేలా కార్మిక వర్గం సత్తా చాటుతామన్నారు.

## దిత్వా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి ౹ నవంబర్ 30** ప్రస్తుతం ఏర్పడిన దిత్వా తుఫాను శ్రీలంకలో ఇప్పటికే భారీ ప్రాణనష్టం, ఆస్తినష్టం సృష్టించింది. తమిళనాడులో కూడా రవాణా వ్యవస్థ దెబ్బతిని, రహదారులుకాలువలు ముంచెత్తగా, ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ అంచనా ప్రకారం, ఈ తుఫాను ప్రభావం నెల్లూరు, తిరుపతి, ప్రకాశం, అన్నమయ్య, చిత్తూరు, కడప జిల్లాలపై అధికంగా ఉండే అవకాశం ఉంది. ప్రభావిత ప్రాంతాల్లో నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలంటూ ఎన్డీఆర్ఎఫ్, పోలీసులు సహా సంబంధిత శాఖలకు ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు, జిల్లా ఎస్పీ ఆదేశాలతో, చింతకొమ్మదిన్నె మండలం బుగ్గవంక పరిసర ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, మండల పోలీస్ అధికారులు సంయుక్త పర్యవేక్షణ నిర్వహించారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే ప్రమాదం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. అత్యవసర ఆశ్రయ కేంద్రాలు ఏర్పాటు చేసిన పాఠశాలలు: జై.కొత్తపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ఊటుకూరు మండల పరిషత్ హై స్కూల్ క్రిష్ణాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రతి గ్రామ సచివాలయ సిబ్బందిని కూడా రెవెన్యూపోలీస్ శాఖల సమన్వయంతో రంగంలోకి దించారు. ప్రజలకు 24 గంటలు సహాయం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. చింతకొమ్మదిన్నె సిఐ బాల మద్దిలేటి మాట్లాడుతూ, "తుఫాను సమయంలో ప్రజల ప్రాణఆస్తి భద్రత కోసం అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయి. మండల పరిధిలో ఒక ఎన్డీఆర్ఎఫ్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌తో పాటు 29 మంది కానిస్టేబుల్స్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటారు," అని తెలిపారు. అత్యవసర సందర్భాల్లో ప్రజలు సంప్రదించాల్సిన టోల్‌ఫ్రీ నంబర్లు: 112 ౹ అత్యవసర సహాయం 1070 ౹ విపత్తు సహాయ హెల్ప్‌లైన్ 1800%-425-0101 ౹% రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఈ కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె సిఐ బాల మద్దిలేటి, స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, ఎన్డీఆర్ఎఫ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నిఖిలేష్ యాదవ్, హెడ్ కానిస్టేబుల్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## బి. మఠం వాసికి డాక్టరేట్ ప్రధానం



**బద్వేలు నవంబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం నరసన్న పల్లె గ్రామానికి చెందిన చెన్నా సుమలత గౌరవ డాక్టరేట్ పొందినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమె కర్నూల్ లోని ఓ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు గా విధులు నిర్వహిస్తోంది. సుమలత విజయవాడలోని కేఎల్ విశ్వవి ద్యాలయం ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో భౌతిక శాస్త్ర విభాగం నందు ఇన్వెస్టిగేషన్ ఆఫ్ ది చేంజ్ ఇన్ స్ట్రక్చరల్ బ్యూమినిసెన్స్ ప్రాపర్టీస్ ఆఫ్ డైస్ప్రోజియం టెర్బిజియం అయాన్స్ డోప్డ్ జింక్ బిస్మత్ బేరియం బోరో ఫ్లోరో టెల్యూ రైట్ గ్లాస్సెస్ ఫర్ లేజర్ అప్లికేషన్స్. అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను విశ్వవిద్యాలయం వారు సుమలతకు డాక్టరేట్ ప్రధానం చేసి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ తన పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాబోయే రోజుల్లో మరిన్ని అంశాలపై తాను పరిశోధనలు చేసి తన తల్లిదండ్రులు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకొస్తానని తెలిపారు.

## పుష్పగిరిలో రెండు చోట్ల బ్రహ్మసూత్ర శివలింగాలు

**నవంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** వల్లూరు మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీ,పంచనదీ క్షేత్రం పుష్పగిరి లో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ గాలిగోపురం ప్రక్కనున్న శ్రీగంగాధరేశ్వర స్వామి ఆలయంలోని శివలింగానికి, శివాలపల్లిలోని శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ శివలింగానికి బ్రహ్మ సూత్రం ఆ రెండు చోట్ల మాత్రమే ఉందని తన పరిశోధనలో తేలిందని ఆదివారం రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ తెలిపారు. పురాతనశివాలయాలలో శివలింగంపై నిలువు గీతలుటాయన్నారు. ఇవి చాలా అత్యంత అరుదైనవని చెప్పారు. అన్ని శివాలయాలలోని శివలింగాలకు ఈ విధమైన గీతలుడవని వివరించారు. ఇలా శివలింగంపైగీతలుడటాన్ని బ్రహ్మ సూత్రమటారని తెలిపారు. బ్రహ్మసూత్రాలను వేద సూత్రాలని కూడా అంటారని, బ్రహ్మ సూత్రాన్ని బాదారాయణ (వ్యాస మహర్షి) రచించారన్నారు. బ్రహ్మసూత్రమటే అంతిమ వాస్తవం, మోక్షమార్గం అనే అర్థాలున్నాయనిచెప్పారు. బ్రహ్మసూత్రాలపై ఆదిశంకరాచార్యులు అనేక వివరణలిచ్చారని వివరించారు. విముక్తి పొందిన ఆత్మకు, అంతర్గత జ్ఞానం, బలముంటాయని, దుఃఖం నుంచి విముక్తి పొందుతారని బ్రహ్మ సూత్రం వివరిస్తోందని తెలిపారు. 555 బ్రహ్మ సూత్రాలున్నాయన్నారు. వెయ్యి సార్లు ఒక శివాలయానికి వెళ్తే ఎంత ఫలితం వస్తుందో ఒక్క బ్రహ్మసూత్ర శివలింగాన్ని దర్శిస్తే అంతే ఫలితం వస్తుందని చెప్పారు. శివాలపల్లి శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర శివలింగానికి బ్రహ్మసూత్ర మధ్యలో ఒక నిలువాటి స్తూపాకార గీతుంటే దానికి కొంచెం క్రిందగా పార్శ్వ భాగాలలో వంపు తిరిగిన గీతలున్నాయని తెలిపారు. శ్రీగంగాధరేశ్వర ఆలయంలోని బ్రహ్మ సూత్ర శివలింగం మధ్యలో స్తూపాకార గీతుంటే దానికి సమానంగా పార్శ్వ భాగాలలో కోణీయ నిలువు రేఖలు వాటికి క్రింది తలంలో వంపు తిరిగిన గీతలున్నాయన్నారు. శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి బ్రహ్మసూత్ర శివలింగం10వ శతాబ్దానికి చెందిందని, శ్రీగంగాధరేశ్వరాలయ బ్రహ్మసూత్ర శివలింగం 13వ శతాబ్దానికి చెందిందని ప్రముఖ స్థపతి, వాస్తు శిల్ప వాచస్పతి డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి వెల్లడించారు.

## విజయబాబు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే వసంత



**రెడ్డిగూడెం/ జి. కొండూరు: (నవంబర్ 30, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి. నాగేశ్వరరావు):** మైలవరం నియోజక వర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ రెడ్డిగూడెం మండలం కొత్త నాగులూరు గ్రామ వాస్తవ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కె.వి.వి సత్యనారాయణ (విజయ బాబు) 63వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు సమక్షంలో కొత్తనాగులూరు గ్రామంలో, నాగులూరు ఎస్సీ ఏరియాలో, సాయన్నపాలెంలో కేకులను కట్ చేశారు. విజయబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆకాంక్షించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ మహాకూటమి నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో సాచివేత ధోరణి తగదు

-హామీల అమలులో ప్రభుత్వం వైఫల్యం.

-యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు విమర్శ.



**బద్వేల్ నవంబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్)** ఉద్యోగ, ఉపాధ్యాయులు గత ప్రభుత్వం పైన చేసిన పోరాటాల ఫలితంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి దోహద పడిందన్నారు. అయితే అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఉద్యోగులను పూర్తిగా విస్మరిస్తున్నదని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆదివారం కడపలోని యుటిఎఫ్ భవన్ లో జరిగిన ఆ సంఘ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారంలోకి రాక మునుపు కూటమి పెద్దలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలు ఇచ్చారని, ఆ హామీలు నిజమని నమ్మి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరిస్తే, ఉద్యోగుల సహకారంతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే ఉద్యోగులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని, ఉద్యోగులకు చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలను ఆరు మాసాలలోగా చెల్లిస్తామని మాట ఇచ్చిన కూటమి పెద్దలు , అధికారం చేపట్టి 16 మాసాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12వ పిఆర్సీని 2023 జూలై మాసం నుండి అమలు చేయాల్సినప్పటికీ, గడువు పూర్తయి రెండేళ్లు దాటినా పిఆర్సీ ఊసే లేదన్నారు. గత ప్రభుత్వం నియమించిన పిఆర్సీ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ రాజీనామా చేసినప్పటికీ, నూతన చైర్మన్ ను నియమించే దిశగా ఆలోచనే చేయడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగుల వేతనాలలో కనీసం రూపాయి కూడా పెరుగుదల లేదన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా అమలు చేయాల్సిన డీఏ లను సైతం ఇవ్వడం లేదన్నారు. నాలుగు డిఏలు చెల్లింపులకు నోచుకోక పెండింగ్లో కొనసాగుతున్నాయన్నారు. ఏడాదిన్నర కాలంలో కేవలం 7500 కోట్ల రూపాయల బకాయిలను మాత్రమే ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించారని పేర్కొన్నారు. ఇంకా దాదాపు 25 వేల కోట్ల పైబడి ఉద్యోగులకు బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. బకాయిలు అడిగినా, పిఆర్సీ అడిగినా ఖజానా ఖాళీగా ఉందంటూ రాష్ట్ర ప్రభుత్వం బీద అరుపులు అరుస్తున్నదని ఎద్దేవా చేశారు.ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో నిరంతరం శ్రమిస్తున్న ఉద్యోగుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం తగదన్నారు. మూడేళ్లుగా సరెండర్ లీవ్ బకాయిలు చెల్లింపులకు నోచుకోవడం లేదన్నారు.తక్షణం 12వ పిఆర్సీని ప్రకటించి, పిఆర్సీ అమలు అయ్యే వరకు 30శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అన్ని రకాల ఆర్థిక బకాయిల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే ధ్యేయంగా ఆర్భాటపు ప్రకటనలు చేసిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ బడుల్లోని బడుగులకు విద్యను అందకుండా చేసేందుకు కుట్రలు పన్నుతున్నదన్నారు. సాల్ట్ పథకం ఒప్పందంలో భాగంగా విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి ప్రభుత్వం క్రమేపి తప్పుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నదని విమర్శించారు. సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులు సైతం టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించాలనే సుప్రీం కోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలన్నారు. ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ జూన్ మాసంలో చేపట్టిన బదిలీలలో బదిలీ పొంది, రిలీవర్ లేని కారణంగా అనేకమంది ఉపాధ్యాయులు పాత స్థానాల్లోనే కొనసాగుతున్నారన్నారు. తక్షణమే వారిని రిలీవ్ చేసి బదిలీ పొందిన స్థానాలకు పంపాలన్నారు. ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత ఉన్నదని, వాటిని భర్తీ చేసేందుకు పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. లేనిపక్షంలో పోరు బాట పట్టక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, సహాధ్యక్షులు వై.రవికుమార్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు చెరుకూరు శ్రీనివాసులు, సి.వి.రమణ, కుర్రా చెన్నయ్య, ఎస్.ఏజాస్ అహ్మద్, మురళీకృష్ణ, ఎ.శ్రీనివాసులు, ఈరి బాలజోజి, ప్రసన్న లక్ష్మి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్ సిపిఎస్ కన్వీనర్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## లక్షార్చన కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి



**నవంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** యర్రగుంట్ల బైపాస్ రోడ్డు లోని అయ్యప్ప స్వామి దేవాలయం నందు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు లక్షార్చన కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామిని దర్శించుకున్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డిని శాలువాతో సత్కరించిన ఆలయ కమిటీ. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## దిత్వా' తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి..

చింతకొమ్మదిన్నె సీఐ బాల మద్దిలేటి



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి ు నవంబర్ 30** ప్రస్తుతం ఏర్పడిన దిత్వా తుఫాను శ్రీలంకలో ఇప్పటికే భారీ ప్రాణనష్టం, ఆస్తినష్టం సృష్టించింది. తమిళనాడులో కూడా రవాణా వ్యవస్థ దెబ్బతిని, రహదారులుకాలువలు ముంచెత్తగా, ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ అంచనా ప్రకారం, ఈ తుఫాను ప్రభావం నెల్లూరు, తిరుపతి, ప్రకాశం, అన్నమయ్య, చిత్తూరు, కడప జిల్లాలపై అధికంగా ఉండే అవకాశం ఉంది. ప్రభావిత ప్రాంతాల్లో నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలంటూ ఎన్డీఆర్ఎఫ్, పోలీసులు సహా సంబంధిత శాఖలకు ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు, జిల్లా ఎస్పీ ఆదేశాలతో, చింతకొమ్మదిన్నె మండలం బుగ్గవంక పరిసర ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, మండల పోలీస్ అధికారులు సంయుక్త పర్యవేక్షణ నిర్వహించారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే ప్రమాదం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. అత్యవసర ఆశ్రయ కేంద్రాలు ఏర్పాటు చేసిన పాఠశాలలు: జై.కొత్తపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ఊటుకూరు మండల పరిషత్ హై స్కూల్ క్రిష్ణాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రతి గ్రామ సచివాలయ సిబ్బందిని కూడా రెవెన్యూ పోలీస్ శాఖల సమన్వయంతో రంగంలోకి దించారు. ప్రజలకు 24 గంటలు సహాయం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. చింతకొమ్మదిన్నె సిఐ బాల మద్దిలేటి మాట్లాడుతూ, "తుఫాను సమయంలో ప్రజల ప్రాణఆస్తి భద్రత కోసం అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయి. మండల పరిధిలో ఒక ఎన్డీఆర్ఎఫ్ సర్కిల్ ఇన్స్పెక్టర్తో పాటు 29 మంది కానిస్టేబుల్స్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటారు," అని తెలిపారు. అత్యవసర సందర్భాల్లో ప్రజలు సంప్రదించాల్సిన టోల్ఫ్రీ నంబర్లు: 112 ు అత్యవసర సహాయం 1070 ు విపత్తు సహాయ హెల్ప్లైన్ 1800%-425-0101 ు% రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఈ కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె సిఐ బాల మద్దిలేటి, స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, ఎన్డీఆర్ఎఫ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నిఖిలేష్ యాదవ్, హెడ్ కానిస్టేబుల్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో వైకాపా నుండి జనసేనకు చేరికలు...





కందువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)

**కాకినాడ జిల్లా నవంబర్ 30 :( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం మండలం వెంకటనగరం గ్రామంలో గ్రామ సర్పంచ్ సింహాద్రి రమాదేవి వైసీపీకి రాజీనామా చేసి జనసేన తీర్థం పుచ్చుకున్నారు. గ్రామ పెద్ద బందిల సత్యనారాయణ (అబ్బులు) తో పాటు సుమారు 200 మంది కార్యకర్తలతో, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి) సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా జనసేన అధ్యక్షుడు తుమ్మల బాబు కందువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ' కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలపు ఆకర్షితులై భారీ ఎత్తున వెంకటనగరం తోటపల్లి వైసిపి కార్యకర్తలు ,నాయకులు జనసేనలోకి రావడం మంచి శుభ పరిణామమని అన్నారు... ప్రధాని మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అన్నదమ్ముల మాదిరిగా రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని దీనికి ప్రజా మద్దతు ఉందని అనేందుకు వెంకటనగరం తోటపల్లి ప్రజలు భారీ ఎత్తున జనసేనలోకి రావడం నిదర్శనం అన్నారు.. కూట ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో అండగా నిలిచి మళ్లీ కొనసాగించే విధంగా తోడ్పడాలని తుమ్మల కోరారు.. నూతనంగా జనసేనలో చేరిన వైసిపి కార్యకర్తల నేటి నుంచి అధికార కోటమి సభ్యులైనని పాత జనసేన నాయకులు వారికి పాత జనసేన నాయకులు సహకరించాలని.. వీరిని శాసనసభ్యులు గారికి పరిచయం చేయాలని కోరారు. అనంతరం తుమ్మల బాబుని సర్పంచ్ రమాదేవి, గ్రామ పెద్దలు బందిల సత్యనారాయణ (అబ్బులు) ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో తుని బ్లాక్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం, గాబు సుభాష్, తలంపంటి బుజ్జి, మండల జనసేన అధ్యక్ష ఉపాధ్యక్షులు రామకుర్తి కామేష్, పిల్ల పద్మరాజు, ధర్మవరం సొసైటీ చైర్మన్ ధర్మవరం సొసైటీ చైర్మన్ దాసం శేషారావు జనసేన నాయకులు వీరబాబు, సొసైటీ డైరెక్టర్ శరణం జయ బాబు, మాజీ ఎంపీటీసీ కోరాపు రాజారావు తదితరులు పాల్గొన్నారు...వచ్చే ఖరీఫ్ నుంచి జిల్లాలో రైతులకు డ్రయర్ మిషన్లను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి తెలిపారు.. మండలంలోని వెంకటనగరంలో ఆదివారం రాత్రి స్థానిక విలేకరులతో మాట్లాడారు.. రైతులు కోతల సమయం లో పడుతున్న ఇబ్బందులు దృష్ట్యా ఈ పరికరాలను అందుబాటులో తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. దీనివలన రైతులకు ధాన్యంలో తేమ శాతం తగ్గి సరైన గిట్టుబాటు ధర లభిస్తుందని తెలిపారు.

## దిత్వా తుఫాన్ వల్ల రానున్న 2 లేదా 3 రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

\- కడప జిల్లా ఎస్పీ



**నవంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికెట్ విశ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రజలకు కడప డిఎస్పి ఎ.వెంకటేశ్వర్లు సూచనలు. భారీ వర్షాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు 1. అత్యవసర అవసరములు లేకుండా బయటకు వెళ్లకండి. 2. నీటితో నిండిన రహదారులు, వంతెనలు దాటేందుకు ప్రయత్నించవద్దు. 3. విద్యుత్ తీగలు, పోల్లు తాకరాదుబీ వాటికి దగ్గరగా కూడా వెళ్లవద్దు. 4. ఇళ్ల చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజ్ సదుపాయాలను శుభ్రం చేసుకోండి. 5. చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లకుండా జాగ్రత్తపడండి. 6. వాతావరణ శాఖ హెచ్చరికలను గమనించి, వాటిని పాటించండి. నదీ పరివాహక ప్రాంత ప్రజలకు సూచనలు: 1. నదులు, వాగులు పొంగిపొర్లే అవకాశం ఉన్నందున తీర ప్రాంతాల వద్దకు వెళ్లకండి. 2. స్థానిక అధికారుల హెచ్చరికలు, సూచనలను తప్పనిసరిగా పాటించండి. 3. వరద నీరు ఇళ్లలోకి చేరే అవకాశం ఉంటే, ముందుగానే సురక్షిత ప్రదేశాలకు తరలించండి. 4. పశువులను ఎత్తైన ప్రదేశాలకు తరలించండి. 5. వరద ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పరికరాలు, స్విచ్ బోర్డులు వినియోగించకండి. కడప జిల్లా పోలీసులు ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం ఎప్పుడూ సిద్ధంగా ఉన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక శాఖ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించవలసిందిగా కోరడమైనది. భారీవర్షాలకు సంబంధించి ఏవైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే ఈ క్రింద తెలిపిన కంట్రోల్ రూమ్ నంబర్లకు లేదా డయల్ 112 కు గాని ఫోన్ ద్వారా తెలియ జేయాలని కడప డిఎస్పి ఎ.వెంకటేశ్వర్లు సూచించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్ : 08562 - 246344 ఆర్డీవో కార్యాలయం, కడప : 08562 - 295990.

# రెడ్డిగూడెం మండలంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత.








**జి.కొండూరు:(నవంబర్ 30, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదివారం రెడ్డిగూడెం మండలంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ శంకుస్థాపన కార్యక్రమల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ....అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, పల్లెల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు.అలాగే రెడ్డిగూడెం మండలంలో రూ.76లక్షల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన సిమెంట్ రహదారులను, సాయన్న పాలెంలో రూ.49 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, పాతనాగులూరులో రూ.12లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, నాగులూరులో రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, నాగులూరు గ్రామంలో రూ.36 లక్షల 15వ ఆర్థికసంఘం నిధులతో నిర్మించనున్న ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిరం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు. అలాగే సంక్షేమంతో పాటు అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని,ప్రధాని మోడీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏపీని అభివృద్ధి పథంలో నిలపడంతో పాటు పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారన్నారు.యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు చర్యలు చేపట్టి వివిధ సంస్థలతో భారీగా పెట్టుబడులు పెట్టిస్తున్నారన్నారు.అలాగే గత ప్రభుత్వ విధ్వంస పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుందన్నారు. అయినా సూపర్ సిక్స్ పథకాల అమలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, మహిళలకు ఫ్రీ బస్ ప్రయాణం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నక్యాంటీన్ల నిర్వహణ పేదలకు వరంగా మారాయన్నారు. అనంతరం నాగులూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ధాన్యం విక్రయించిన గంటల వ్యవధిలోనే అన్నదాతలకు విక్రయ సొమ్మును చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. టీడీపీ సీనియర్ నేత విజయబాబు జన్మదిన వేడుకల సందర్భంగా కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

# రహదారి అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే వసంత






**మైలవరం/జి.కొండూరు:(నవంబర్ 30, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ మైలవరం నుంచి వెల్వడం, చంద్రాల గ్రామం వరకు బ్లాక్ టాప్ తారు రహదారి అభివృద్ధి పనులు వెల్వడం గ్రామంలో పేరంటాలమ్మ గుడివద్ద పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఈ బీటీ రహదారి అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇచ్చి కృషి చేసినట్లు వెల్లడించారు. ఇందుకు గాను ఆర్ అండ్ బి నుంచి రూ.6 కోట్లు మంజూరయ్యాయని, రహదారి అభివృద్ధి పనులు నాణ్యతతో జరుగుతున్నట్లు ఎమ్మెల్యే వసంత పేర్కొన్నారు. చంద్రబాబు రింగ్ వద్ద ఉన్న గోతులు కూడా పూడ్చి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని స్థానిక నాయకులకు సూచించారు. మైలవరంలో అంబేద్కర్ విగ్రహాల దగ్గర నుంచి ఎస్సీ ఏరియా చివరి వరకు కూడా తారు రోడ్డుగా అభివృద్ధి చేయాలని టీడీపీ నాయకులు మైక్ బాబూరావు కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ) ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వసంత




**మైలవరం/జి.కొండూరు:(నవంబర్ 30, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ మైలవరం పట్టణంలో ఇటీవల మృతి చెందిన ఇరువురు కుటుంబాలను పరామర్శించారు. టీడీపీ నాయకులు, మైలవరం మాజీ ఎంపీటీసీ యర్రంశెట్టి కన్నారావు, బండి వెంకట కృష్ణరామారావు ఇటీవల మృతి చెందారు. వీరిరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మైలవరం మండలంలోని బొర్రగూడెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ఆలయ పూజారి జాజుల నాగభూషణం ఇటీవల మృతి చెందడంతో.. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ బొర్రగూడెం గ్రామానికి విచ్చేసి ఆయన చిత్రపటానికి పుష్పములు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చాగలమర్రిలో ఘనంగా అయ్యప్ప విళక్కి (పడి) పూజ....


హెూమాలు నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు..... చిన్నారులతో దీపోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**చాగలమర్రి , నవంబర్ 30( ప్రజా జ్యోతి న్యూస్ ) బీ నంద్యాల జిల్లా** చాగలమర్రి పట్టణంలోని ఏకశిల పదనెట్టాంబడి అయ్యప్ప స్వామీ ఆలయంలో పడి పూజ ఆదివారం నిర్వహించారు. గురుస్వాముల ఆధ్వర్యంలో తెల్లవా రుఝామునుండే అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులచే దీపాలతో గ్రామోత్సవం నిర్వహించారు. అయ్యప్ప విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పడిపూజ నిర్వహించారు. 18మెట్లను అలంకరించి దీపాలు వెలిగించారు. మాలధారుల అయ్యప్పనామ స్మర ణ, సంకీర్తనతో ప్రాంతం మార్మోగింది. అనంతరం హారతులు పట్టి మెట్లకు అయ్యప్ప మాలధారులు పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యములో పలు ప్రాంతాల గురు స్వాములకు శాలువ కప్పి సత్కరించారు.శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమాజం ఆధ్వర్యములో అన్న ప్రసాద వితరణ చేసారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో ఎస్ఐ సురేష్ ప్రత్యేక పోలీసు బృందాలతో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సుంకు జనార్దన్ రావు , కార్యదర్శి మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , కమిటీ సభ్యులు , కాకుమాను నాగభూషణం శెట్టి , గురు స్వాములు జయదేవరెడ్డి , రాయుడు స్వామి , వందవాసి నాగేశ్వర రావు , వందవాసి మహేష్ , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

# స్వాహా చేసి .. పోటీకి దూరమై



**కై లాస్‌నగర్:** గ్రామ పంచాయతీ పాలనలో సర్పంచ్‌లది కీలకపాత్ర. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటా యించే నిధులతో పాటు స్థానికంగా వసూలయ్యే పన్నులను సక్రమంగా వినియోగిస్తూ గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించాల్సిన బాధ్యత వారిదే. అయితే జిల్లాలో కొంతమంది సర్పంచ్‌లు అడ్డదారి తొక్కారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారు. దీంతో డిఫాల్టర్లుగా మిగిలి సర్పంచ్ పదవీకి పోటీకి అనర్హులుగా మిగిలారు. వారి వివరాలను జిల్లా ఉన్నతాధికారులతో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించారు. అయితే స్వాహా చేసిన సొమ్ము రికవరీని అధికారులు విస్మరించడం గమనార్హం.

**రూ.1.49 కోట్ల నిధుల దుర్వినియోగం**

జిల్లాలో 1990 నుంచి 2024 వరకు జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవి చేపట్టిన వారి లో 46 మంది నిధులను దుర్వినియోగం చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం వినియోగించాల్సిన రూ.1.49 కోట్ల నిధులను పక్కదారి పట్టించారు. అధికారులు విచారణ జరిపి నిధుల దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారించినా వారు నయాపైసా తిరిగి ప్రభుత్వానికి చెల్లించలేదు. దీంతో డిఫాల్టర్లుగా మిగిలిపోయారు. ఇందులో అత్యధికంగా 2006%–%10 సమయంలో 18మంది, 2013%–%18 సమయంలో నలుగురు నిధులను పక్కదారి పట్టించిన ట్లు తేలింది. ఇందులో అత్యధికంగా జైనథ్ మండలంలో 12మంది, తాంసిలో ఎనిమిది మంది, బో థ్‌లో ఆరుగురు, ఉట్నూర్‌లో నలుగురు, ఇచ్చోడలో ముగ్గురు, ఆదిలాబాద్ రూరల్‌లో నలుగురు, తలమడుగు, గుడిమత్నూర్, బేలలో ఇద్దరేసి చొప్పున, నేరడిగొండ, నార్నూర్, బజార్‌హత్నూర్, ఇంద్రవెల్లిలో ఒక్కొక్కరు చొప్పున నిధులను స్వాహా చేసి డిఫాల్టర్లుగా నిలిచి పోటీకి దూరమయ్యారు.

**తాజా మాజీలు ముగ్గురు..**

తాజా మాజీలుగా మారిన వారిలో ముగ్గురు అనర్హులుగా తేలారు. 2019%–%24 వరకు సర్పంచ్‌గా పనిచేసిన వారిలో ఉట్నూర్ మండలం హస్నాపూర్‌లో అత్యధికంగా రూ.37లక్షల 93వేల 930 నిధుల దు ర్వినియోగం జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. అలాగే ఇచ్చోడ మండలం నర్సాపూర్%–%టి సర్పంచ్, ఉపసర్పంచ్ కలిసి రూ.22లక్షల13వేల 831 నిధులను స్వాహాచేశారు. ఉట్నూర్ మండలంలోని శ్యాం నాయక్ తండా సర్పంచ్ రూ.2లక్షల 23వేల157 నిధులు దుర్వినియోగం చేసినట్లుగా తేలింది. వీరు కూడా ప్రస్తుతం పోటీకి అనర్హులుగా మిగిలారు.

**అటకెక్కిన రికవరీ ...**

దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయాల్సిన జిల్లా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి న వెంటనే వారితో తమకు సంబంధం లేదనట్లుగా వ్యవహరిస్తున్నారు. మొక్కుబడిగా నోటీసులు జారీ చేసి సరిపెడుతున్నారనే విమర్శలున్నాయి.

## ఆలయ నిర్మాణాలకు దరఖాస్తులు చేసుకోండి:

టీటీడీ శ్రీవాణి ట్రస్ట్

**తిరుమల:(నవంబర్ 30, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ నిధులతో గ్రామాల్లో భజన మందిరాల నిర్మాణం కోసం దరఖాస్తులు చేసుకోవాలని దేవాదాయ శాఖ తెలిపింది. దేవాలయ నిర్మాణ స్థలం ఆధారంగా మందిరాలను టైప్ లుగా విభజించి రూ.10 లక్షల నుండి రూ.20 లక్షల వరకు నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. స్థల వివరాలు, యజమాని (ఎన్ఓసి) ను జతచేసి, దరఖాస్తులను సంబంధిత దేవాదాయ శాఖ కార్యాలయాలకు అందజేయాలని అన్నారు.

## కుస్తీ పోటీదారులకు ప్రోత్సహకం అందించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు మరియు గుమ్మనూరు ఈశ్వర్ గారు...



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..** ఇటీవల మన గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణానికి చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి లో విజయవాడ నందు నిర్వహించిన కుస్తీ పోటీలలో గెలుపొంది గోల్డ్ మెడల్స్ సాధించడం తెలిసిందే ఈసందర్భంగా కుస్తీ కోచ్ రాఘవేంద్ర గారు మరియు మెడల్స్ గెలిచిన విద్యార్థులు ఈరోజు గుంతకల్లు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు శ్రీ. గుమ్మనూరు జయరాం గారిని మరియు ఆయన తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ శ్రీ. గుమ్మనూరు ఈశ్వర్ గారిని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి డిసెంబర్ 4వ తేదీన జాతీయ స్థాయి లో జరిగే కుస్తీ పోటీలలో పాల్గొనేందుకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లే సందర్భంగా విద్యార్థులకు కావలసిన సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే గారిని మరియు గుమ్మనూరు ఈశ్వర్ గారిని కోరగా స్పందించిన ఎమ్మెల్యే గారు మరియు గుమ్మనూరు ఈశ్వర్ గారు విద్యార్థుల సదుపాయాల కోసం 35వేల రూపాయల నగదును గుమ్మనూరు జయరాం గారి మనవడు మరియు యువనేత గుమ్మనూరు ఈశ్వర్ గారి ముద్దుల తనయుడు చిరంజీవి ఈషన్ సాయి చేతుల మీదుగా అందించి కచ్చితంగా జాతీయ స్థాయి లో రాణించి పతకాలు సాధించి మన నియోజకవర్గం గౌరవం నిలబెట్టాలని విద్యార్థులకు సూచించారు...

## నేడు మండల వ్యాప్తంగా 7,106 ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

– ఎంపీడీఓ సుబ్బారెడ్డి



**దువ్వూరు,నవంబర్ 30 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల వ్యాప్తంగా నేడు 7,106 ఎన్టీఆర్ భరోసా పింఛన్లుగాను, 3,05,59, 000/– డబ్బులు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీఓ సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులందరికీ సాయంత్రం లోగా పింఛన్లు పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశిం చామన్నారు.

## వివాహ మహెూత్సవానికి హాజరైన ఉమామహేశ్వర నాయుడు...





**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్ బీ నవంబర్ 30 ( ప్రజా జ్యోతి).** కుందుర్పి మండల కేంద్రానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు వన్నురప్ప ఆహ్వానం మేరకు వారి కుమార్తె మూర్తమ్మ వెడ్స్ మారుతి ప్రసాద్ ల వివాహ వేడుకకు ఫాదర్ ఫెర్రర్ కళ్యాణ మండపంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు మరియు ఈ కార్యక్రమంలో కుందుర్పి మండల ఎంపీపీ కమలమ్మా నాగరాజు,మాజీ జడ్పీటీసీ రాజగోపాల్,అపిలేపల్లి సర్పంచ్ అతావుల్లా, జంబుగుంపల సర్పంచ్ గంగాధర,మహంతాపురం ఎంపీటీసీ ఈరన్న,ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిప్పేస్వామి,రాము,ఐటీ వింగ్ మర్రిస్వామి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లింగప్ప, అనుమప్ప, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## గూడెంకు ఎన్నికలు లేనట్లే?

**దండేపల్లి :** ఆ ఊరి పేరు గూడెం.. దీనిని గిరిజన గ్రామం అనుకుంటే పొరబడ్డట్లే.. పేరును బట్టి అప్పటి ప్రభుత్వం ఎస్టీకి కేటాయించింది. కానీ ఇక్కడ ఒక్క గిరిజనుడు కూడా లేకపోవడం గమనార్హం. ఎప్పుడు ఎలక్షన్‌లు వచ్చినా దీనిని ఎస్టీకి కేటాయించడం పరిపాటిగా మారింది. గత 38 ఏళ్లుగా ఇక్కడ ఎన్నికలు జరుగడం లేదంటే ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలో 31 గ్రామ పంచాయతీలున్నాయి. ఇందులోని గూడెం గ్రామ పంచాయతీలో 3468 జనాభా ఉండగా, 2140 మంది ఓటర్లు ఉన్నారు. 10 వార్డులు ఉన్నాయి. ఇందులో 5 జనరల్, 5 ఎస్టీలకు రిజర్వ్ చేశారు. సర్పంచ్ స్థానాన్ని ఎస్టీలకు రిజర్వ్ చేశారు. ఎవరు ఏ ప్రాతిపాదికన జనాభా లెక్కించారో తెలియదు కానీ.. ఇక్కడ ఒక్క గిరిజనుడు లేకపోయినా ప్రభుత్వం ఏజెన్సీ గ్రామంగా గుర్తించింది. 1987 నుంచి ఎస్టీకి కేటాయిస్తూ వస్తున్నారు. కానీ అప్పటి నుంచి ఎన్నికలు జరగడం లేదు. సర్పంచ్ పదవిని ఎస్టీలకు రిజర్వు చేయడంతో అనేకసార్లు గ్రామస్తులు ఆందోళనలు చేపట్టినా ఫలితం లేకుండా పోయింది. గూడెం జీపీలో నామినేషన్ కేంద్రం ఏర్పాటు చేశారు. రిటర్నింగ్ అధికారితోపాటు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఇతర అధికారులు నామినేషన్ కేంద్రంలో నామినేషన్ల కోసం వేచి చూస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి దొరకకపోవడంతో ఇతర జనరల్ వార్డు స్థానాలకు కూడా పోటీ చేయడానికి అభ్యర్థులు ఆసక్తి చూపడం లేదు. దీంతో నామినేషన్ కేంద్రం బోసిపోతున్నది.

# ఆంధ్ర కింగ్ తాలూకా.. మూడు రోజుల్లో ఎన్ని కోట్లంటే?




టాలీవుడ్ హీరో రామ్ పోతినేని నటించిన లేటెస్ట్ మూవీ ఆంధ్ర కింగ్ తాలూకా. అభిమానుల భారీ ఆశలు పెట్టుకున్న ఈ సినిమా నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో రిలీజైంది. మొదటి రోజే మిక్స్‌డ్ టాక్ రావడంతో వసూళ్ల పరంగా నిరాశపర్చింది. తొలి రోజు కేవలం రూ.4 కోట్లకు పైగా కలెక్షన్స్ మాత్రమే రాబట్టింది. ఇక వీకెండ్ కలిసి రావడంతో వసూళ్లు కాస్తా పెరిగినట్లు తెలుస్తోంది. ఈ మూవీ రిలీజైన మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.16.5 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టింది. మూడో రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.5 కోట్లకు పైగా కలెక్షన్స్ సాధించింది. నెట్ వసూళ్ల పరంగా చూస్తే రూ.10 కోట్ల మార్క్‌ను దాటేసింది.

అయితే మేకర్స్ అంచనాలకు తగ్గట్టుగా వసూళ్ల రాబట్టడంలో ఆంధ్ర కింగ్ సక్సెస్ కాలేకపోయాడు. ఈ మూవీ బ్రేక్ ఈవెన్ సాధించాలంటే ఇప్పటికే 50 కోట్ల గ్రాస్ వసూలు చేయాలి. కానీ మూడు రోజులైనా ఆ మార్క్ దరిదాపుల్లోకి కూడా వచ్చేలా కనిపించడం లేదు. దీంతో ఈ మూవీ వసూళ్లపై మేకర్స్ ఆందోళన చెందుతున్నారు. కాగా.. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా కనిపించగా.. ఉపేంద్ర కీలక పాత్ర పోషించారు. ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో తెరకెక్కించారు.



# 'ది రాజా సాబ్' పోస్ట్ ప్రొడక్షన్ ఆలస్యం ప్రభాస్ అభిమానుల్లో ఆందోళన!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టుల్లో నటిస్తూ తన మార్కెట్‌ను మరింత పెంచుకుంటున్నారు. అదే సమయంలో ప్రేక్షకులు అతని ప్రతి సినిమా కోసం అపారమైన ఆసక్తితో ఎదురు చూస్తారు. ప్రభాస్ క్రేజీ ప్రాజెక్ట్‌లో ఒకటైన 'ది రాజా సాబ్' త్వరలో విడుదల కావాల్సి ఉంది. రొమాంటిక్, హారర్, కామెడీ కలిసిన యూనిక్ జానర్‌లో దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం మొదటి నుంచే సినీ వర్గాల్లో ప్రత్యేక చర్చనీయాంశమైంది. ముఖ్యంగా ప్రభాస్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించబోతున్నారని సమాచారం రావడంతో ఈ సినిమా పైన హైప్ ఇంకా పెరిగింది. మొదట ఈ సినిమా డిసెంబర్ 5, 2025న రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. కానీ తర్వాత విడుదల తేదీని సంక్రాంతి 2026 జనవరి 9కు మార్చారు. అయితే ఈ తేదీ కూడా ఖరారు కాలేదని ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారమవుతోంది. ఈ అనుమానాల నడుమ మేకర్స్ ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేసి "సంక్రాంతికే వస్తున్నాం" అని క్లారిటీ ఇచ్చారు. అయినప్పటికీ ఇండస్ట్రీలో మాత్రం సరికొత్త మాటలు వినిపిస్తున్నాయి. ఇండస్ట్రీలో వినిపించే టాక్ ప్రకారం థియేట్రికల్, ఓటీటీ, సాటిలైట్ రైట్స్ వంటి కీలక డీల్స్ ఇంకా ఫైనల్ కాలేదట. ప్రభాస్ సినిమాలపై సాధారణంగా భారీ క్రేజ్ ఉండే నేపథ్యంలో ఇది కొంచెం ఆశ్చర్యకరంగా ఉంది. డిస్ట్రిబ్యూటర్లు రిస్క్ తీసుకోవడానికి మొహమాటపడుతున్నా రని, సినిమా బజ్ ఆశించిన స్థాయిలో లేదని, కావలసిన రేంజ్‌లో ఆఫర్లు రాలేదని సమాచారం ప్రభాస్ నటించే 'స్పిరిట్' సినిమాకు ఇప్పటికే ?160 కోట్ల భారీ ఓటీటీ డీల్ కుదిరినట్లు వార్తలు వచ్చాయి. అయితే 'రాజా సాబ్' విషయంలో ఇంకా ఓటీటీ ఒప్పందం జరగకపోవడం చర్చనీయాంశమైంది. ఈ సినిమాకు విపరీతంగా %ఎఖీశ% ఉండటం వల్ల పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఆలస్యమవుతున్నాయట. గ్రాఫిక్స్ వర్క్ పూర్తికాకపోవడం కూడా విడుదల తేదీపై ప్రభావం చూపుతోంది. ఇటీవల విడుదలైన ఫస్ట్ సింగిల్ మంచి స్పందన తెచ్చుకున్నప్పటికీ, సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేయలేకపోయిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీనితో సినిమా నిజంగా సంక్రాంతికే వస్తుందా? లేక వాయిదా పడుతుందా? అనే సందేహాలు అభిమానుల్లో కనిపిస్తున్నాయి.



# ఓటీటీలోకి రష్మిక మందన్నా 'ది గర్ల్ ఫ్రెండ్'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించిన సూపర్ హిట్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ 'ది గర్ల్ ఫ్రెండ్' ఓటీటీలోకి రావడానికి సిద్ధమవుతోంది. థియేటర్లలో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, మరియు హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతుంది. ఈ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించగా.. దీక్షిత్ శెట్టి కథానాయకుడిగా నటించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. భూమా (రష్మిక మందన్న) పీజీ చేయడానికి హైదరాబాద్ లోని ఓ కాలేజ్ లో జాయిన్ అవుతుంది. అదే కాలేజ్ లో పీజీ చేయడానికి వచ్చిన విక్రమ్ (దీక్షిత్ శెట్టి) భుమాని ఇష్టపడతాడు. ఒక బలహీనమైన క్షణంలో భూమా కూడా విక్రమ్ ని ఇష్టపడుతుంది. విక్రమ్ కి జెలసీ, పోసిస్సివెన్స్ ఎక్కువ. తనది పాత కాలం మనస్తత్వం. విక్రమ్ తో రోజులు గడుపుతున్నకొద్ది భూమాకి కొన్ని విషయాలు అర్థమౌతూవస్తుంటాయి. రిలేషన్షిప్ లో ఓ చిన్న బ్రేక్ కావాలని ఆడుతుంది. ఆ తర్వాత ఏం జరిగింది? విక్రమ్ ఎలా రియాక్ట్ అయ్యాడు ? ఈ కథలో దుర్గా (అను ఇమ్మానుయేల్) పాత్ర ఏమిటి? చివరికి భూమా ఎలాంటి నిర్ణయం తీసుకుందనేది మిగతా కథ.



# కెరీర్‌లో తొలిసారి.. ఘోస్ట్‌గా కనిపించబోతున్న దీపికాపదుకొనే!

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో వన్ ఆఫ్ లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ నటి దీపికా పదుకొనే ప్రభాస్‌తో కల్కి 2898 ఏడీలో మెరిసిన ఈ బ్యూటీ సీక్వెల్‌లో నటించేందుకు మాత్రం నో చెప్పిందని తెలిసిందే. దీంతోపాటు సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో రాబోతున్న స్పిరిట్ ఆఫర్‌ను కూడా వద్దని చెప్పింది. ఈ భామ కెరీర్‌లో తొలిసారి డిఫరెంట్ రోల్ చేస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలువనుందన్న వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ తెరకెక్కించనున్న రెండు కొత్త ప్రాజెక్టుల్లో దీపికా పదుకొనే బెంగాలీ ఘోస్ట్ (దెయ్యం) శాఖ్చునిగా కనిపించనుందట. ఈ బ్యానర్‌లో మ్యాడ్ డాక్ హార్రర్ కామెడీ యూనివర్స్ సూపర్ పాపులారిటీ ఉందని తెలిసిందే. తాజా టాక్ ప్రకారం ఈ టాప్ బ్యానర్ ఇటీవలే రెండు సినిమాల కోసం దీపికాపదుకొనేను సంప్రదించాయట. అయితే నిర్ణయం తీసుకోవాలంటే మొత్తం స్క్రిప్ట్ కావాలని అడిగినట్టు బీటౌన్ సర్కిల్ సమాచారం. ఇప్పటివరకు అధికారిక ప్రకటన ఏం రాకున్నా.. తాజా వార్తలు గమనిస్తే దాదాపు ఈ సినిమాలు ఫైనల్ అయినట్టేనని అర్థమవుతోంది. ఒకవేళ ఇదే నిజమైతే దీపికా పదుకొనే కెరీర్‌లోనే ఇది కొత్త చాప్టర్ కానుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాజా ప్రాజెక్టులతో మ్యాడ్ డ్యాక్ ఫిలిమ్స్ హార్రర్ కామెడీ యూనివర్స్ మరింత విస్తరించనుందని అర్థమవుతోంది. దీపికాపదుకొనే ప్రస్తుతం ఆట్లీ-అల్లు అర్జున్ కాంబోలో రాబోతున్న ప్రాజెక్టులో నటిస్తోంది. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది.

# నిర్మాతగా కిరణ్ అబ్బవరం.. లవ్ సాంగ్ వచ్చేసింది!




టాలీవుడ్ హీరో కిరణ్ అబ్బవరం నిర్మిస్తోన్న తాజా చిత్రం తిమ్మరాజుపల్లి టీవీ. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ పీరియాడికల్ మూవీలో కెమెరా అసిస్టెంట్‌గా పనిచేసిన సాయితేజ్ హీరోగా నటిస్తున్నారు. కేఏప్రొడక్షన్స్ పతాకంపై ఈ మూవీని నిర్మిస్తున్నారు. కిరణ్ అబ్బవరం గత చిత్రాలకు ఆన్‌లైన్ ఎడిటింగ్ చేసిన వి. మునిరాజు ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి క్రేజీ సాంగ్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. చిన్ని చిన్ని అంటూ సాగే ఫస్ట్ సింగిల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ఈ లవ్ అండ్ రొమాంటిక్ సాంగ్ ఆడియన్స్‌ను అలరిస్తోంది. ఈ పాటకు సనారే లిరిక్స్ అందించగా.. హరిణి ఇవటూరి, పవన్ కల్యాణ్ పాడారు. ఈ సాంగ్‌కు వంశీకాంత్ రేఖన సంగీతమందించారు. కాగా.. ఈ చిత్రంలో వేదశ్రీ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ మూవీలో ప్రదీప్ కొట్టె, తేజ విహాన్, స్వాతి కరిమిరెడ్డి, అమ్మ రమేశ్, సత్యనారాయణ వడ్డాది, మాధవి ప్రసాద్, టీవీ రామన్, చిట్టిబాబు ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com